
ప్రసిద్ధ బాలల రచయిత డా॥ వి.ఆర్.శర్మ కలం నుండి జాలువారిన ఈతరం టీనేజ్ పిల్లల ఆధునిక కాల్పనిక నవల 'బాలవర్ధన్'. ప్రతివారం 'నేటినిజం' పాఠకుల కోసం ప్రత్యేకం...

6

# బాలవర్ధన్

ఈ తరం టీనేజ్ పిల్లల ఆధునిక కాల్పనిక నవల

( ప్రసిద్ధ జానపద కథ బాలనాగమ్మ కథ స్ఫూర్తితో ఆధునిక సృజన)




## బాల వికాసం

దాదాపుగా ఓ గంట పావు ప్రయాణం తరువాత వాళ్ళు ఆర్మూర్ దాటారు. మరి కొద్దిసేపటికి ఎడమవైపున శ్రీరామ్‌సాగర్ ప్రాజక్టు కనిపిస్తుండగా తాతయ్యకు ఫోన్ చేసాడు బాలవర్ధన్.

“ఎక్కడివరకు వచ్చారు?” అడిగాడు ఆయన.

“పోచంపాడు దాటుతున్నాం” చెప్పాడు బాలవర్ధన్.

“ఐతే ఓ పని చేయండి. నిర్మల్‌లో ఉన్న గెస్ట్ హౌస్‌కు వచ్చేయండి. అది రాముకు తెలుసు. కాసేపట్లో నేనూ అక్కడికే చేరుకుంటాను.”

“నిర్మల్ కేనా?” మళ్ళీ అడిగాడు సందేహంగా బాలవర్ధన్.

“ఔను. అనుకోకుండా అర్జంటుగా రమ్మని నాకు డిపార్ట్‌మెంట్ నుంచి ఫోన్ వచ్చింది. టైగర్ జోన్‌లో కొన్ని మార్పులు, చేర్పులు చేయడానికి ఈరోజు ఓసర్వే చేయాల్సి వుంది. మిగతా విషయాలు అక్కడికి వచ్చాక చెప్తాను.”

“సరే తాతా! నువ్వు చెప్పినట్టుగా మేం గెస్ట్ హౌజ్‌కు వెల్తాం.”

వాళ్ళు నిర్మల్‌లో ఉన్న ఆ గెస్ట్‌హౌజ్‌కు మరి కాసేపటికి చేరుకున్నారు. అక్కడ ఉన్న వాచ్‌మెన్‌కు కులకర్ణి ఫోన్ చేసినట్టున్నాడు. వీళ్ళు వెళ్ళగానే అతడు మర్యాదగా పలకరించి, కూచోవడానికి ఓ గదిని చూపించాడు.

మరో పది నిమిషాల్లో కులకర్ణి కారు వచ్చేసింది. లోపలికి వస్తూనే మనవణ్ణి చూసి ఆయన ముఖం సంతోషంతో వెలిగి పోయి ంది. “ఎలా వున్నావురా బాలా!” అంటూ ప్రేమగా గాఢంగా కౌగలించుకున్నాడు. రామును కూడా “ఏరా రాముడూ! బాగున్నావా?” అంటూ భుజంమ్మీద ఆత్మీయంగా చేయివేసి దగ్గరికి తీసుకున్నాడు.

“నాగరత్న ఫోన్ చేసి చెప్పింది. మిమ్మల్ని ఓ మూడు నాలుగు రోజులు నా దగ్గరే ఉ ంచుకుంటానని చెప్పాను. సరేనంది.” చెప్పాడు వాళ్ళతో.

“చాలా థాంక్స్ తాతా! నాకూ నీతో కొంత పనుంది.” సంతోషపడుతూ అన్నాడు బాలవర్ధన్.

వాళ్ళు మాట్లాడుతుండగానే బయట ఏదో వాహనం వచ్చిన శబ్దమైంది. వాచ్‌మెన్ వచ్చి చెప్పాడు “అయ్యా! సార్ వాళ్ళు వచ్చారు.”

“హలో కులకర్ణి సర్! గుడ్ మార్నింగ్. ఎలా ఉన్నారు?” అంటూ లోపలికి వచ్చాడు మధుసూదన్. అతడు ఆ ప్రాంతంలో ఉన్న టైగర్ రిజర్వ్ ప్రాంత అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడానికి వచ్చిన ప్రత్యేక అధికారి. ఇరవైయైదేళ్ళ యువకుడు. నిలువెల్లా ఉత్సాహం తొణికిసలాడుతున్నట్టు ఉన్నాడు.

“థాంక్యూ మధూ! నేను బాగానే ఉన్నాను. మీరెలా ఉన్నారు? క్షేమమే కదా!” స్నేహంగా పలకరించాడు కులకర్ణి.

“అంతా మీలాంటి పెద్దవాళ్ళ బ్లెస్సింగ్స్ సర్. ఈ బాబెవరు?” అని అడిగాడు వాళ్ళను చూస్తూ.

“నా మనుమడు బాలవర్ధన్. మా ఆత్మీయుడు, మా కొడుకు లాంటివాడు రాము.” వాళ్ళను పరిచయం చేశాడు కులకర్ణి. “వీళ్ళు నా దగ్గరికని ఆదిలాబాద్ బయల్దేరారు. వాళ్ళను ఇక్కడికే రమ్మని చెప్పాను. ఇంతకు ముందే వచ్చారు. నాతో బాటే తిరిగితే ఈ ప్రాంతాలు కూడా చూస్తారు కదా అనిపించింది.”

“ మంచి పని చేశారు. బాగా ఎంజాయ్ చేస్తారు. మనం ఇక్కడే టిఫిన్ చేసి వెళ్దాం.” అంటూ వాచ్‌మెన్‌ను పిలిచి టిఫిన్లను తొందరగా ఏర్పాటు చేయమని పురమాయించాడు మధుసుదన్.

వాళ్ళు టిఫిన్లు చేసి బయలు దేరేసరికి పదకొండు కావస్తున్నది. అటవీశాఖ వారి జీపులోనే బయలు దేరారు. వాళ్ల కార్లు అక్కడే ఉంచారు. ఎనిమిది మంది కూర్చునే జీపు అది. రాము, మధుసూదన్, గన్ పట్టుకుని ఎస్కార్టు మారుతి, డ్రైవర్ గోపాల్ కూర్చున్నారు. ఏయే ప్రాంతాలకు వెళ్ళాలో, ఎక్కడెక్కడ ఆగాల్సి వుంటుందో డ్రైవర్‌కు క్లుప్తంగా సూచించాడు మధుసూదన్. వాహనం బయల్దేరింది.

“ఆదిలాబాద్ అంటేనే అడవుల జిల్లా. కొందరు మనుషుల స్వార్థానికి ఎంతో ధ్వంసమైనా, ఇంకా అమూల్యమైన అటవీ సంపద ఎంతో ఇక్కడ మిగిలి వుంది. ఇది మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్‌లతో, ముఖ్యంగా మహారాష్ట్ర అడవులతో, అభయారణ్యాలతో కలిసివున్న భూభాగం. సహ్యాద్రి, కెరిమెరి కొండలతో, గోదావరి, దాని ఉపనదుల పరీవాహక ప్రాంతం ఉ న్న జిల్లా. మహారాష్ట్ర అభయారణ్యాల్లోంచి జంతువులు, ముఖ్యంగా పులులు కొంత కాలంగా ఇక్కడికి వలస వస్తున్నాయని గుర్తించారు. రెండువేల పదకొండులో ఈఅడవిలో చాలా ప్రాంతం పులుల అభయారణ్యంగా మార్చారు. దీన్ని కొన్ని జోన్లుగా ఏర్పాటు చేశారు. తెలంగాణా ఏర్పడిన తరువాత మూడు కొత్త జిల్లాల్లో అంటే నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌ల లో ఈ అభయారణ్యం కనిపిస్తుంది” తాత కులకర్ణి చెప్తుంటే బాలవర్ధన్ శ్రద్ధగా వింటున్నాడు.

“ఎకో టూరిజం నిబంధనల ప్రకారం ప్రభుత్వం వారు ఈ అభయారణ్యంలో జిన్నారం, కడెం వంటి చోట్ల సందర్శకులకు అనుమతులు ఇచ్చారు. అందుకు తగిన రక్షణ ఏర్పాట్లు చేస్తున్నారు. 'టైగర్ రిజర్వ్ రీ ఆర్గనైజేషన్' కార్యక్రమంలో పని చేయడానికి మీ తాతయ్య లాంటి అనుభవమున్న వారిని ప్రత్యేక అధికారులుగా నియమించారు. వన్య ప్రాణులను, పులులను ఈ అడవిలో నివాసానికి వచ్చేలా ఆకర్శించడానికి అవసరమైన ఏర్పాట్లను సూచించడం, ఈప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసుల రక్షణ ఏర్పాట్లు చేయడం వంటి అనేక విషయాల్లో వీరి సలహాలు, సూచనలు ప్రభుత్వం తీసుకుంటున్నది” చెప్పాడు మధుసూదన్.

వాళ్ళ వాహనం నిర్మల్ నుంచి కడెం, జిన్నారం వైపు వెళ్తున్నది. సుమారు అరవై డెబ్బై కిలోమీటర్ల దూరం వచ్చివుంటారు. రోడ్డుకు రెండు వైపులా పచ్చని అడవి, ఎడమవైపున కడెం ప్రాజక్టు కనిపిస్తున్నాయి. మరికొంత సేపటికి ఎడమవైపు మరో రోడ్డు కనిపించింది. ఆ వైపు తిరిగింది వాహనం. రెండువైపులా పచ్చగా కనిపిస్తున్న అడవి. టేకు, సీసం, తుమ్మ, వెదురు ఇంకా బాలవర్ధన్‌కు పరిచయంలేని ఎన్నో రకాల చెట్లు కనిపిస్తున్నాయి. 'ఔషధాలకు పనికివచ్చే చెట్లుకూడా ఉండొచ్చు' అనుకున్నాడు రాము. వాళ్ళ వాహనం మెల్లగా ఎడమవైపు తిరిగి రోడ్డు దిగింది. మనుషులు, పశువులు నడవడంవల్ల ఏర్పడ్డ సన్నటి బాటలా ఉందది. అలా

మట్టితో, రాళ్ళతో, ఎగుడు దిగుళ్ళతో నిండిన ఆ బాటలో మెల్లగా ఓ అరగంట వెళ్ళిన తరువాత ఓ చిన్న గిరిజన తండా కనిపించింది.

అక్కడ వీళ్ళ జీపు ఆగగానే, అక్కడికి ఎవరో ఇద్దరు పెద్దవాళ్ళు వచ్చారు. వాళ్ళ వెంబడే చిన్నపిల్లలు కొందరు పరిగెత్తుకుని వచ్చి జీపును చూస్తూ నిలబడ్డారు. కులకర్ణి ఆ పెద్దవాళ్ళతో ఏదో మాట్లాడుతున్నాడు. బాలవర్ధన్ కొంత ముందుకు వెళ్ళి, ఆ గుడిసెలనూ ఇళ్ళనూ పరిసరాలనూ పరిశీలనగా చూస్తూ నిలబడ్డాడు.

కొంతసేపటి తరువాత “సరే దాదా! మరి మేం బయలుదేరుతాం” అని, ఆ పెద్దవాళ్ళకు చేతులు కలిపి నమస్కరించి కులకర్ణి వాళ్ళు వెనుదిరిగారు. అందరూ ఎక్కగానే జీపు బయలు దేరింది.

“ప్రభుత్వం వన్యప్రాణుల సంరక్షణలో ఇక్కడి ప్రజల భాగస్వామ్యం, సహకారం కోరుతున్నది. వారు కూడా సహకరిస్తున్నారు” చెప్పాడు మధుసూదన్. బాలవర్ధన్ ఆ అడవిని తన్మయంగా చూస్తున్నాడు. ఇన్నేళ్ళలో ఇలా అడవిని చూసే అవకాశం రాలేదు, ఇలాంటి అనుభవం కలుగలేదు. ఏదో తెలియని పారవశ్యం కలుగుతున్నది. మనసులో స్వచ్ఛమైన హాయి, తేలికతనం నిండిపోతున్నది. తన తల్లి గుర్తుకువచ్చింది. 'మా అమ్మ ఒడిలో ఉన్నప్పుడు బహుశా ఇలాగే ఉందేమో' అనిపించింది.

వాళ్ళ జీపు మళ్ళీ రోడ్డు ఎక్కింది. అలా ఓ ఐదారు కిలోమీటర్లు వెళ్ళిన తరువాత కుడి వైపు ఉన్న అడవి లోపలికి మళ్ళింది. మట్టి, రాళ్ళు,గుంతలతో నిండివున్న అడవిబాట అది. బాటకు అనుకొన్నట్టుగా

ఉన్న పొదలు, చెట్లు... అక్కడక్కడ చెట్లమీద కోతులు, ఏవో పక్షులు. వాళ్ళ వాహనం మెల్లగా ముందుకు పోతున్నది. ఓ చోట తోవ పల్లంగా ఉండి, ఏదో నీటి ప్రవాహం మోకాలి ఎత్తున ఆ తోవకు అడ్డంగా పారుతున్నది. చాలా జాగ్రత్తగా జీపును నడుపుతున్నాడు గోపాల్. అలా వాళ్ళు చాలా దూరం ప్రయాణం చేసారు. ఆ మట్టి మార్గం కూడా ముగిసిపోయి సన్నటి కాలిబాట కనిపించింది. తోవకూడా లేని ఆ అడవి తోవలో మధుసూదన్ సూచనలను అనుసరిస్తూ, వాహనాన్ని ఎంతో చాకచక్యంగా నడుపుతున్నాడు గోపాల్. కొంత దూరంలో ఓ చిన్న ఊరు కనిపిస్తున్నది. ఆ బాట కూడా ఆ ఊరి ముందుకు వచ్చి ఆగిపోయింది.

‘ఇలాంటి చోట్ల ఎలా వుంటారో! ఎలా బతుకుతున్నారో వీళ్లు. పాపం ఏదైనా అవసరం వస్తే, ఏ రోగమో వచ్చి ప్రాణంమ్మీదికి వస్తే ఏంచేస్తారో?” రాము తనలో అనుకుంటూ గట్టిగానే అన్నాడు.

“తమకు తెలిసిన వైద్యం చేసుకుంటారు. తప్పనిసరైతే, ఓ మంచానికి తాళ్ళు కట్టి, ఓ పొడవైన కర్రకు దాన్ని ఉయ్యాల లాగా వేలాడదీస్తారు. ఆరోగిని ఆ మంచంమ్మీద పండబెట్టి, ఆ కర్రను భుజాల మీద ఎత్తుకొని ముందు వెనక మోస్తూ తీసుకొని పోతారు. అప్పటిదాకా బతికితే బతికినట్టు. పోతే పోయినట్టు.” చెప్పాడు డ్రైవర్ గోపాల్ తన చూపులు మరల్చకుండానే.

“ఎంత కష్టం కదా సార్! వీళ్ళతో పోల్చుకుంటే మనం ఎంతో అదృష్టవంతులం కదా!” అన్నాడు రాము తమలాంటివాళ్ళ పరిస్థితికి సంతోషపడుతూ.

“ఎక్కడుండే సమస్యలు అక్కడుంటాయి సార్!.. రోగాలే కాదు పురుగూ బూచీ, జంతువులూ, విషరోగాల నించి కూడా వీళ్ళకు గండాలుంటాయి” మళ్ళీ చెప్పాడు గోపాల్.

“అయినా అడవిని వదిలి రమ్మంటే వీళ్ళు ప్రాణాలు పోయినట్టే అనుకుంటారు. అడవే ఈ ఆదివాసుల బతుకు. అడివే వాళ్ళ ప్రాణం. అడివే వాళ్ళ సమస్తం” అన్నాడు కులకర్ణి. అతని గొంతులో ఏదో తెలియని విషాదం ధ్వనించింది.

“సర్, ఈ ప్రాంతాల్లోనే ఇటీవల పులి తిరుగుతున్న జాడలు కనిపించిన సమాచారం అందింది” అంటూ, మధుసూదన్ తమ కుడివైపు చూపిస్తూ చెప్పాడు.

“ఆదిలాబాద్ అంటేనే అడవుల జిల్లా. కొందరు మనుషుల స్వార్థానికి ఎంతో ధ్వంసమైనా, ఇంకా అమూల్యమైన అటవీ సంపద ఎంతో ఇక్కడ మిగిలి వుంది. ఇది మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్‌లతో, ముఖ్యంగా మహారాష్ట్ర అడవులతో, అభయారణ్యాలతో కలిసివున్న భూభాగం”

“అదిగో అక్కడ కనిపిస్తున్న లొద్దిగూడెం వాళ్ళ పశువును ఎత్తుకపోయిందట. ఇంకా ఇక్కడి సిసి కెమరాల్లో మాత్రం అది కనిపించలేదు.”

అందరూ మాటలు ఆపి అటువైపు చూసారు. సుమారు ఓ వందాయాబై గడపలున్న పల్లె అది. పల్లె మొదట్లో ఓ పాత పెంకుటిల్లు .దాని ముందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బోర్డు కనిపించింది. ఇటీవలే ఏర్పాటు చేశారు దీన్ని. ఇంకా ప్రారంభం కాలేదు. వచ్చే విద్యాసంవత్సరం మొదలౌతుందని ప్రకటించారు” చెప్పాడు మధుసూదన్.

వాళ్ళ వాహనం ఓ ఇంటిముందు ఆగింది. కొంతభాగం తడికలు కర్రలతో, కొంత మట్టి గోడలు పైన పెంకులతో కట్టుకున్న నివాసం అది. దాని చుట్టూ కట్టెలతో నిర్మించిన కంచె ఉన్నది. అది ఆ ఊరి పెద్ద మనిషి ఇల్లు.

వీళ్ళు కూచోవడానికి ఓరెండు మంచాలు వేసి, కూచోబెట్టి మర్యాద చేశాడు ఆ పెద్దమనిషి. కొంతసేపు వాళ్ళ మంచిచెడ్డలు మాట్లాడిన తర్వాత పులి విషయం అడిగాడు మధుసూదన్. “ఔ సారు, మొన్న రాత్రి కూడా మా పిల్లగానికి కనబడ్డదట!” అన్నాడతడు.

“నిజమా!” నమ్మలేనట్టు చూశాడు మధుసూదన్.

“సత్తెమే సార్! మా బీము అబద్ధం చెప్పెటోడు గాడు” నమ్మకంగా చెప్పాడా పెద్దాయిన. మొన్న రాత్రి చేను దగ్గర కంచె మీద ఉన్నప్పుడు వానికి పులి కనిపించిందట. కాని అది దూరంగా ఉన్న అడివిదిక్కు తిరిగి జిన్నారం దిక్కు పోతున్నదట. ఎన్నెల ఎలుగుల మంచిగనే కనబడ్డదట” అతడు అది నిజమేనని నొక్కి చెప్పాడు.

వీళ్ళు ఈ విషయాలు మాట్లాడుకుంటుంటే, బాలవర్ధన్ రాముతో కలిసి ఆ ఊరును చూడాలనుకొని బయలుదేరాడు. ఆవూరి పిల్లలు కొందరు రకరకాల ప్రశ్నలతో, మాటలతో వాళ్ళతో స్నేహం చేసుకొని వెంటవచ్చి, తమ ఊరును చూపించారు. పెంకుటిళ్ళు , గుడిసెలు, కొట్టాలు, కట్టెలతో కట్టిన కంచెలు, పశువులు,మేకలు,

కోళ్ళు, మట్టి తోవలు, బావులు, ఇళ్ళ ముందున్న మనుషులు... ఇలా ఊరంతా చూపించారు. వీళ్ళను చూసిన కుక్కలు కొంతసేపు అరుస్తూ వెంబడించాయి. పిల్లలు వాటిని అదిలిస్తే దూరంగా నిలబడి చూస్తూ, అరవడం తగ్గించాయి. అలా వాళ్ళు ఊరు చూసి వచ్చేసరికి ఓ పదిహేను నిమిషాలు పట్టింది.

‘ సరే, మా వాళ్ళు దాన్ని వెతుకుతారు. మీరు జాగ్రత్తగా ఉండండి. ఇక మేము బయలుదేరుతాం”అని ఆ పెద్దమనిషికి చెప్పి, చేతులు కలిపి లేచి నిలబడ్డాడు మధుసూదన్. నమస్కరిస్తూ లేచాడు కులకర్ణి. వాళ్ళ జీపు ఆ ఊరు దాటివచ్చి ఆగ్నేయ దిశగా కదిలింది.

“ఇక జిన్నారం వెల్దాం సర్. అక్కడ మీరు చెప్పిన ఆ ఆయుర్వేద డాక్టర్ వెన్నెల గారిని కలిసి, మీకు కావలసిన మందులు తీసుకొని వెళ్ళిపోదాం. మీ ఇంట్లోవున్న డాక్టర్ రాజేశ్వర్ గారు ఆ మందులు తెమ్మని చెప్పారని మీరు నాతో అన్నారు కదా” అంటూ కులకర్ణి అభిప్రాయం కోసం ఆయిన ముఖం చూశాడు మధుసూదన్.

ఆయన “సరే” అన్నట్టు తల వూపాడు. “డాక్టర్ వెన్నెల ఆయుర్వేదంలో యం.డి. చేసి ఈ ప్రాంతంలో పెరిగే ఔషధ మొక్కలు, వృక్షాల గురించి అధ్యయనం చేస్తున్నారు. అందుకోసం కొంతకాలంగా జిన్నారంలో ఉంటున్నారట. రాజేశ్వర్ డాక్టర్ చెప్పారు” అని, ఆమెను గురించి మధుసూదన్‌కు పరిచయం చేశాడు కులకర్ణి.

జీపు ముందుకు పోతూవుంటే అడవి క్రమంగా చిక్కబడుతున్నది. అనేక మెలికలు తిరుగుతూ, ఎగుడు

దిగుళ్ళలో పెద్దా చిన్నా రాళ్ళను తప్పించుకుంటూ, జీపు చాలా మెల్లగా వెళ్తున్నది. సాయంత్రం నాలుగు దాటింది. ఎక్కడా నర సంచారం కనిపించడం లేదు. చెట్లమీద కోతులు కనిపిస్తున్నాయి. అక్కడక్కడా ఎగురుతూ చెట్ల కొమ్మల మీద వాలుతూ, కూస్తున్న పక్షులు. కొంత దూరంగా కనబడుతున్న గుట్టలు. వాటిమీద దట్టంగా పెరిగిన వృక్షాలు. జీపు ఏదో గుట్టను దాటడానికి దాని చుట్టూ తిరిగి పోతున్నది.

“మనం ఈ గుట్టను దాటి, ఓ నాలుగు కిలోమీటర్లు పోతే జిన్నారం దగ్గర రోడ్డు ఎక్కేస్తాం” అని, “గోపాల్! అదిగో ఆ కనిపించే వెదురు చెట్ల దగ్గర ఆపు” అని డ్రైవర్‌తో చెప్పాడు మధుసూదన్. కొంత సమతలంగా అనిపించిన చోట జీపును ఆపాడు గోపాల్. “సర్, మీరు ఓసారి ఈచోటును చూడాలి” అని కులకర్ణితో చెపుతూ, కిందకు దిగాడు మధుసూదన్. కులకర్ణి కూడా చుట్టూ చూస్తూ జీపు దిగాడు. అతని వెనకే అందరూ దిగారు.


“అదిగో సర్. అక్కడ...ఆ మడుగు పక్కన గడ్డి భూములను పెంచడానికి ఏమైనా తగిన అవకాశం

ఉంటుందేమో చూడండి. మడుగుకూ, తీరాన కనబడుతున్న ఆ దట్టమైన చెట్లకూ నడుమ పొదలతో కూడిన విశాలమైన స్థలం ఉంది. అక్కడ ఎత్తయిన గడ్డి పెంచి అక్కడికి మేతకోసం,నీళ్ళకోసం వన్యమృగాలూ, పులులూ వచ్చేలా మనం ఏమైనా చేయగలమేమో అనిపిస్తున్నది. మీరూ చూడండి” రిక్వెస్టు చేస్తున్నట్టుగా అడిగాడు మధుసూదన్. అతడు చెప్తున్నది వింటూ, ఆ మడుగు వైపు సాలోచనగా చూస్తూవున్న కులకర్ణి “నిజమే, అటు వెళ్ళి చూద్దాం.పదండి” అని ముందుకు నడిచాడు.

రాము మాత్రం “నేను ఇక్కడే కూచుంటాను” అని జీపెక్కాడు.







-డా॥వి.ఆర్.శర్మ
సెల్:9177887749

### బాల గేయం
## గాంధీ తాత

'బాపూజీ' యను గాంధీతాత
భారతమాత ముద్దుబిడ్డగా
'పోరుబందరు'లో జన్మించాడు
బాగా చదివి లండన్‌లో
'బారిష్టరు'గా తొరిగొచ్చాడు!

పడవను ఎక్కి దక్షిణాఫ్రికా
'ప్రాక్టీసు'కై వెళ్లాడు!
తెల్లదొరలు పెట్టే హింసల్ని
తెలివిగా ఎదిరించాడు
స్వదేశ స్వాతంత్ర్యమ్ముకై
సత్వరమే తిరిగొచ్చాడు!

ఉప్పు సత్యాగ్రహమే గాక
'క్విట్ ఇండియా' ఉద్యమాలతో
బిత్తర పోవగ ఆంగ్లేయులనే
బిరాన బయటకు తరిమేశాడు,
హిందూ-ముస్లిం 'భాయీ భాయ'ని
అందరినీ ప్రేమించాడు!
గిట్టని 'గాడ్సే' తూటాలకు
బలియై అమరుడు అయ్యాడు!



- డా॥ వడ్డేపల్లి కృష్ణ
9246541699

## అమరం

కడుపున బుట్టి ఎదురుగుతున్న కొడుకు
అందీ అందని చేతులతో అమ్మ నడుమును
చుట్టి నన్ను ఎత్తుకో అమ్మాయన్న
అల్లరి చేష్టలకు చిరునవ్వుతో ముందుకు
కొనసాగుతుంటే, నడుస్తున్న తల్లి
పాదాల కడ్డం తిరిగి వదలక విడువక
మరీ మరీ మారాం చేస్తుంటే అలుపెరుగని
తల్లి మనస్సు అలసిపోయిన బిడ్డను
చూచి తల్లడిల్లిన మనసుతో
యదపై నున్న కొంగుతీసి కొడుకు నెత్తిన కప్పి
బుజ్జిగిస్తూ దారి నడిపిస్తుంటే
పేగుతో ముడిపడిన ఈ అనుబంధం
ఎన్నటిదో, ఇంకెన్నాళ్లో, ఇంకెంత దూరమో!
అమ్మ అనుబంధం
ఊహకందనిది, అమ్మ అనురాగం
కొంటె దొరకనిది..


-విజయశ్రీ
7674909701

## అక్షర మాలలు

అక్షరం అక్షరం అక్షరం
అ తోనే అక్షరాలు ఆరంభం
అ తోనే అక్షరమాలలు కట్టేది
మాటల మూటలు అక్షర రూపాలై
పుస్తక, గ్రంథాలలో ఒదిగేది
కనిపించని నీ మాటలే
అక్షర రూపాలై కనిపించు.
అ నీవు పలుకు తొలి తేనె పలుకు
అమ్మేరా నీ కమ్మని తొలి పిలుపు
అ లేకుంటే ఆ తియ్యని పలుకేది
అమ్మ పెట్టిన మాటల బిక్ష
అక్షర కవచాలై నిలుచు నీకు రక్ష
వాణి ఏ చోట వినిపించిన
వాణి ఎవని యందు నిలిచిన
వాణి ఏ నోట పలికిన
పలికిన ప్రతి పదము
రాయగా భాగవతము.
మాటల జీవన నావకు,
అక్షరాలు చక్కని చుక్కానులు.
అ తోనే అవనిరా!
అక్షరమే,
అవనిపై నిన్ను జేసె మనిషిగ
అన్య జీవుల కెల్ల మిన్నగ
అమ్మ నీకు జన్మనిచ్చు
అవని నీకు బ్రతుకు నిచ్చు
అక్షర నేత్రాలు వెలుగు నిచ్చు.
అమ్మ అవని వేరంటే ఒప్పుకోను
అక్షర మాలలు మీకు అల్లి
పూజించుట మరిచిపోను.
(అక్షరాస్యత దినోత్సవ
సందర్భంగా)



- పి.బక్కారెడ్డి
9705315250




## లోపలి మనిషి

వామన రూపం వజ్రసంకల్ప తేజం
భూ సంస్కరణతో బూర్జువా
బూజు దులిపిన ధీమంతం
ఢిల్లీ పీఠమెక్కె దశ దిశ నిర్దేశించె
ఆర్థికమాంద్యంతో నిస్తేజమైన దేశాన్ని
సంస్కరణల సరళభూమిగా శ్రీకారించె..
చిన్నారి పొన్నారి చిరుతప్రాయం
నిజాం మతోన్మాదం బ్రిటిష్ సామ్రాజ్యవాదం
రెంటినీ ధిక్కారించె నతడిలో వందేమాతరం
బహిష్కృతుడై భారతావనిని పరికించె
పల్లె నుంచి ఢిల్లి దాకా వేసె
ప్రతి అడుగు ఓ ఆశయమై
రాజకీయాల్లో ఇంతై వటుడింతై
ఎదిగి వొదిగెనతడె అపర చాణక్యం
జగమెరిగిన బహుభాషా పాండితి
కేంద్ర పదవుల్లో పదునుతేలిన పరిణితి
అవినీతి బంధుప్రీతికి అసలందని నిర్ణీతి
నిజాయితీకి నిబద్దతకు మూల్యం తెల్పి
మరీ నిర్ణయశీలుడై నిల్చి గెలిచిన
మనందరి మది
'లోపలిమనిషి ' అతడు !!



- భీమవరపు పురుషోత్తం
సెల్ : 9949800253

పుస్తక సమీక్ష

# భిన్నభావాల కవితామాలిక 'వర్ణిక'


ప్రతి మనిషిలోనూ అంతర్గతంగా ఒక కవి, ఒక కథకుడు, ఒక గాయకుడు ఉంటాడు. సంతోషానికో, దు:ఖానికో, మంచికో, చెడుకో మదిలో మెదిలే భావాలకు అక్షరరూపాన్నివ్వటమే కవిత్వం. వచన కవిత్వం కవితారూపాల్లో కాస్తంత సులభమైనప్పటికీ మరీ వచనంగా కాక కవితలో కవితాధోరణికూడా ఉంటే ఆ కవిత పదికాలాల పాటు మనగలుగుతుంది. ఇప్పటివరకు ఎన్నో కవితాసంకలనాలు, కవితాసంపుటాలు కవులు, కవయిత్రులనుండి వెలవడ్డాయి. కానీ ఈ 'వర్ణిక' కవితామాలికలో నలుగురు కవయిత్రులు నాట్యం, సామాజిక సేవ, వాఖ్యానం, బోధనావృత్తుల లోవుండి తమ ప్రవృత్తిని కవిత్వంవైపు మళ్ళించి, సమకాలీన సమాజంలో నిత్యం ఎదురయ్యే, ఎదుర్కొంటున్న సమస్యల్ని, దురాచారాల్ని భిన్నమైన భావాలతో కవితలల్లి వాటిని ఒక కవితామాలికగా మలచి ఆ వాగ్దేవిని అలంకరించారు.

ఈ పుస్తక ముఖచిత్రం సప్తవర్ణాల ఇంద్రధనుస్సు తో దేదీప్యమానంగా వెలిగిపో తున్నది. ఇంద్రధనుస్సులో వివిధ వర్ణాలు చోటుచేసుకున్నట్లే ఇందులోని కవితలు కూడా వివిధ భావాలతో ఆకృతులను దాల్చాయి. ఈ కవితామాలిక కృతి స్వీకర్త గుదిబండి వెంకటరెడ్డి వారి ప్రతి జన్మదినోత్సవానికి అనేకమంది కవుల, కవయిత్రుల కవిత్వానికి చోటినస్తూ వివిధ అంశాలతో కవితాసంకలనాలని ప్రచురిస్తు న్నారు. ఈ పుస్తకసంపాదకులు వి.వి.రాఘవరెడ్డి ఒక సాంస్కృతిక సంస్థకి ప్రధానకార్యదర్శిగాఉండి సాహిత్యాన్ని, కళలను తనదైన రీతిలో పోషిస్తున్నారు. ఇంతమంది కలయికతోటి వెలుగుచూడబోతున్న వర్ణిక కవిత్వ వివరాలల్లోకి వెళితే....

ఈ కవితామాలికలో మొదటిగా నాట్యమ యూరి టి.వి.శిరీష 'శృతినీవు...గతినీవు.... ఈ నా కృతినీవు భారతీ!' అంటూ సరస్వతీదేవి ప్రార్థనతో మొదలుపెట్టారు. తరువాత ఆషాఢంలో లోకకల్యాణార్థం అనాదిగా జరుగుతూవస్తున్న బోనాలపండుగను ఎలా జరుపుకోవాలో చెబుతూ 'ఊయలలూగరావే బోనాలమ్మా' అంటూ ఆ దయగల తల్లిని ఆహ్వానించారు. నేస్తం గురించి చెబుతూ నేస్తం అవకాశవాది కాదనీ, అది ఊహలకందని అందమైన బంధమనీ చెబుతూ 'పలుమతాల భాషల కదంబం నేస్తం, కష్టసుఖాలలో సరిగమ అంటే పదనిస అంటూ జతకలిసేది నేస్తం' అని నేస్తం అనే పదానికి చక్కని నిర్వచనాన్నిచ్చారు. కవయిత్రికి అభినందనలు.

ప్రతివారికీ జీవితంలో బాల్యం, కౌమారం, యవ్వనం దశలు ఎలా ఉంటాయో, వార్థక్యంకూడా ఒక దశే. 60 సం॥లు రాగానే మాకు వృద్ధాప్యం వచ్చేసింది, ఇక మా పని అయిపోయింది అని మానసికంగా కృంగిపోయేవారికి 'వృద్ధాప్యం ఒక అందమైన అనుభూతుల సౌధం/ జీవితాన్ని ఇంద్రధనుస్సులా ఆహ్వానించే/ అపురూపమైన రంగుల హరివిల్లు' అంటూ ధైర్యాన్ని నూరిపోసారు. ఇంటి మహాలక్ష్మిగా నడయాడే కూతుర్ని గురించి వ్రాస్తూ 'సరసమైన శబ్దాలకు, అందమైన అర్థాలకు/ ...../శరత్కాల పూర్ణచంద్ర లావణ్య నా కూతురు' అని కూతుర్ని అభివర్ణించడం అమోఘంగా ఉ ంది.

సామాజిక సేవే వారి జీవితాశయంగా ఎంచుకున్న పద్మశ్రీలత కవయిత్రికూడా. వీరు సమకాలీన సమాజంలో నిత్యం ఎదురయ్యే బాల్యవివాహాలు, ప్రేమ వివాహాలు చేసుకొని మోజు తీరగానే భార్యల్ని హింసించటం, బడుగు వర్గాలలోని నిరక్షరాస్యతలాంటి సమస్యలపై అక్షరాస్త్రాలను సంధించారు కవయిత్రి పద్మశ్రీలత. 'అల్లారు ముద్దుగా




పెంచే మీ పెద్దలే/నీకు ఒక కంచెను వేసి,అర్థాంగిని చేసే ప్రయత్నం చేసి/ తాము కుమార్తెను ఈత రాని సంసారంలోకి నెడుతున్నారు' అని బాల్య వివాహాలను తీవ్రంగా విమర్శించారు బాలవధువు-మురిపాలే మరుగు అన్న కవితలో.

భార్యాభర్తలు పోట్లాడుకొని విడాకులు తీసుకుంటే ఒంటరివారై, అనాథలైన పిల్లల మానసిక స్థితి ఏ విధంగా ఉంటుందో బాలల మానసిక ఆక్రందనని 'పిల్లలం-చిరుదివ్వెలం' అన్న కవితలో ఆర్ద్రంగా అక్షరీక రించారు. కవయిత్రి సూక్ష్మపరిశీలనకు అభినందనలు. ఆడపిల్ల ఎంత చదువరి అయినాపెళ్ళయిన తరువాత 'మెట్టినింట అణుకువగా ఉంటూ పుట్టింటి పరువును నిలబడితే తల్లిదండ్రుల నయనాల ఆనందభాష్పాలు' అంటూ చక్కటి సందేశాన్నిచ్చారు. కవయిత్రికి అభినందనలు.

బహుముఖ ప్రజ్ఞావంతురాలు విశ్వైక తన కవితలలో ముందుగా మాతృదేవోభం, పితృదేవోభవ అన్న విధంగా తల్లిదండ్రుల గొప్పదనాన్ని గురించి చెబుతూ అక్షరాభివందనం చేశారు. అమ్మని గురించి వ్రాస్తూ 'జీవితమాగాణికి పంటనీరు అమ్మ' అని, నాన్నను గురించి వ్రాస్తూ 'తెరవెనుక మిగిలే అజ్ఞాత శిఖరం నాన్న' అని నిర్వచించటం అత్యద్భుతంగా ఉంది. ఇది అక్షర సత్యం. అలానే 'దిక్కుతోచని రైతు' కవితలో 'పంట భూమిని చూసి పసిపాపలా నవ్వే రైతు / దిక్కులు చూస్తూ దిగులుగా కూర్చున్నాడు/..../విత్తనాలకని వెళితే నాణ్యతలో లోపాలు' అంటూ దేశానికి వెన్నెముకైన రేతు నేడు కల్తీ ఉచ్చులో చిక్కుకొని ఏ విధంగా విలవిలలాడుతున్నాడో చక్కగా అక్షరీకరించారు. అలానే ఆడపిల్లకు పెళ్ళిచేసి, అప్పగింతల తంతు ముగియగానే అత్తవారింటికి పంపేటప్పుడు తల్లిదండ్రులు పడే ఆవేదన ఎలా ఉంటుందో చెబుతూ, అప్పటిదాకా పైకి గంభీరంగా కనపడిన నాన్న కూతురు అత్తవారింటికి వెళ్ళిన కొన్నాళ్ళకే ఎలా బెంబేలెత్తిపోతాడో వాస్తవికంగా చక్కగా వివరించారు 'ఒకసారి వచ్చిపోరాదూ' కవితలో.అలానే వృద్ధాప్యాన్ని వెలుగులను పంచే దివిటీతో పోల్చడం అత్యంత రమణీయంగా ఉంది.

బోధనావృత్తిలో ఉన్న స్నిగ్ధమాధవి వ్రాసిన కవితలలో 'పేదరికం వెనుదిరిగింది' కవితలో కర్మానుసారం పేదరికంలో ఉన్నా మనోధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పేదరికాన్ని అధిగమించవచ్చని ఒక చిన్న నీతి కథలా కవితనందించటం కవయిత్రి కవితాపరిపక్వతకు తార్కాణం. తెలంగాణ ఆడబడుచుల ఆరాధ్యదేవత బతుకమ్మ. ఆ పండుగ విశేషాలు చెబుతూ కొందరు ఈ పండు గను కూడా రాజకీయం చేస్తున్నారు. మమ్మల్ని బతుకమ్మా దీవించమ్మా! అంటూ వాపోయారు.

అలుపెరుగక దేశసరిహద్దుల్లో అహోరాత్రాలు దేశరక్షణకై పహారాకాస్తున్న వీరజవాన్లను నడిచే దేవుళ్ళు మీరంటూ నీరాజనాలు పలకటం రచయిత్రికిగల దేశభక్తిని తెలియజేస్తున్నది. సమాజంలో నానాటికీ అవినీతి పెరిగిపోతున్నది కాబట్టి మనమందరం సంఘటితంగా అవినీతిపై ఉక్కుపాదం మోపుదామని పిలుపునిచ్చారు ఒక కవితలో. అలానే యుద్ధం అనర్థం అని చెబుతూ వివరించిన కవిత చాలాబాగుంది. 'గుప్పెడు మనసుకు ఆభరణం జాలి' కవితలో చెత్తకుప్పల్లో విసిరేయబడ్డ పసికందులను గురించి ప్రస్తావిస్తూ 'గుండె కన్నీటి చెలమల్లో ఆసరా నీవై నిలవాలి/ తేనెలు కురిపించి వెలుగుల్ని పంచాలి' అంటూ హితోక్తి పలకటం చాలా బాగుంది. చివరిగా 'స్త్రీ శక్తి అనన్యం' అంటూ ఘంటా బజాయిం చారు. మంచి కవితలను అందించినందుకు కవయిత్రులకు అభినందనలు.

ఇటువంటి కవితాసంకలనాలు ప్రచురించటానికి సాహితీసాంస్కృతిక సంస్థలు ముందుకొస్తుంటే వర్ధమాన కవులు, కవయిత్రుల కవిత్వాభివృద్ధికి తోడ్పాటునిచ్చిన వారవుతారు. ఇంత మంచి కవిత్వాన్ని అందించిన కవయిత్రులు నలుగురికీ మరొక్కసారి అభినందనలు....


ప్రతులకు: జి.భవాని రెడ్డి, బి70/ఎఫ్1, పి.ఎస్.నగర్, విజయనగర్ కాలని, హైదరాబాద్-500057, తెలంగాణ. సెల్:9849882783. వెల:100, పేజీలు:95



- పి.జయలక్ష్మి,
సెల్:9490233148

## నిత్య స్మరణీయులు

### భీష్ముడు



-దోరవేటి
సెల్:9866251679

గంగాపుత్ర! యశోచరిత్ర! పితృసౌఖ్యార్థమ్ము నా జీవనం
బుం గాఢిన్నపు బ్రహ్మచర్యపు వ్రతమ్మునే దీక్షగా దాల్చి, హే
యుం గూర్చుంగను త్యాగజీవనమునం దిచ్ఛన్ ప్రయాణించి, దు
స్సంగత్వంబు భరించినావు కురువంశానంద! దేవవ్రతా!

కొడుకులకై తలిదండ్రులు
తడయక నీ లోకమందు త్యాగము జేయం
దొడగుదురు; తండ్రి కోరకై
జడియక జీవనము నిడిన సచ్ఛారిత్రా!

ధర్మము, వంశరక్షణము, త్యాగము, న్యాయము, శౌర్యధైర్యముల్
నిర్మల మానసంబు మహనీయ గుణమ్ములుగాగ నిత్యస
త్కర్మలయందు జీవనము తప్పక నిల్పిన యోధ! భక్తియం
తర్మిఖువయ్యు నందరికి దైవసమానుడవైతి విద్ధరన్.

తుచ్ఛపు సుఖముల నొల్లని
స్వేచ్ఛా జీవనము, సత్యశీలము నీవై
స్వచ్ఛంద మరణ వరయుత
కచ్ఛపివై జ్ఞానబోధ గావించితివే.... !



మహాకవి డా॥ సి. నారాయణరెడ్డిగారిచే "వ్యాఖ్యాన దక్షుడు"గా ప్రశంసలు పొందిన వ్యాఖ్యాత కవి, రచయిత, విమర్శకులు, బాలసాహితీవేత్త నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియాలో సహాయ సంపాదకులు డా॥పత్తిపాక మోహన్.

సముద్రం, బంతిపూలు, పచ్చబొట్టు, కౌముది సాహిత్య వ్యాసాలు, 'తెగిన పోగు' దీర్ఘ కవిత, 'కఫన్' చేనేత నానీలు మొదలగు ముప్పైకి పైగా పుస్తకాలు వీరి రచన, సంపాదకత్వంలో వచ్చాయి.

'పిల్లల కోసం మన కవులు( 2005), 'చందమామ రావే' (2009)., 'వెన్న ముద్దలు' (2016), 'ఆకుపచ్చని పాట' స్వచ్ఛ సర్వేక్షణ తొలి బాల గేయాలు, 'ఒక్కేసి పువ్వేసి చందమామ' బాలల బతుకమ్మ పాటలు (2018), 'పిల్లల కోసం సినారె కథ 'అఆ ఇఈ' బాల లయలు (2019). 'బాలల తాతా బాపూజీ' గాంధీ గేయాలు, గేయ కథ బాల సాహిత్యరచనలు, 'పిల్లల కోసం మన పాటలు' (2014), 'పిల్లల కోసం పొడుపు కథలు' (2017), 'వానా వానా వల్లప్పా' బాల గేయాలు, 'ఆకుపచ్చని ఆశలతో' (2019) తెలంగాణ బడి పిల్లల అక్షర సంతకాలకు సంపాదకత్వం వహించారు. ఆంగ్లం, ఇతర భారతీయ భాషల్లోంచి, పదహారు పుస్తకాలు పిల్లల కోసం తెలుగులోకి అనువదించారు.

తెలంగాణా ప్రాథమిక స్థాయి తెలుగు పాఠ్య పుస్తక సంపాదకుల్లో ఒకరు. 1997లో 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి యువ విశిష్ట సాహిత్య పురస్కారం', 2009లో తెలుగు విశ్వ విద్యాలయం 'కీర్తి పురస్కారం', 2011లో తెలుగు విశ్వవిద్యాలయం బాల సాహిత్య పురస్కారం', లభించాయి. 2017 తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో 'రాజన్న సిరిసిల్ల జిల్లా సాహిత్య పురస్కారం', 'డా॥ నన్నపనేని మంగాదేవి బాల సాహిత్య పురస్కారం', డా॥ తిరుమల శ్రీనివాసాచార్య సాహిత్య పురస్కారం', 'మధురకవి మల్లవరపు జాన్ స్మారక సాహిత్య పురస్కారం', 'డా॥ వేదగిరి రాంబాబు బాల సాహిత్య పురస్కారం', 2018లో 'అంగల కుదుటి సుందరాచారి సాహిత్య పురస్కారం', 'బాల గోకులం 'బాల నేస్తం' పురస్కారం, 'డా. చింతోజు బ్రహ్మయ్య– బాలమణి బాల సాహిత్య వికాస పురస్కారం', 2019లో 'సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు జన్మదిన సాహిత్య పురస్కారం, 'శకుంతలా జైని స్మారక తొలి బాల సాహిత్య పురస్కారం', 'మైగిఫ్ట్ యువ సాహిత్య పురస్కారం', 'కాళోజి కర్మయోగి పురస్కారం', 'సమతారావు బాల సాహిత్య పురస్కారం' అందుకున్నారు.

ఇప్పుడు గాంధీజయంతి సందర్భంగా "బాలల తాత బాపూజీ" అంటూ మరో పుస్తకం ముస్తాబైంది. నేటినిజం పాఠకులకు ప్రత్యేకం..

– సంపాదకులు

పోరుబాట నడిపించిన
ఉద్యమాల శాలలు
పరపాలన నెదిరించగ
నిలచినట్టి కేంద్రాలు
సత్యాగ్రహ ఆశ్రమాలు
సమానత్వ ఆశ్రయాలు
మహాత్ముని ఆలోచన
వర్ధిల్లిన మందిరాలు.
జోతలు

జోతలివే అందుకొనుము
గాంధీ తాత
భరతజాతి కంతటికి
స్ఫూర్తి ప్రదాత
దక్షిణ ఆఫ్రీక కదా
విప్లవాల తొలి నడక
దండిదాక సాగినదీ
నీ ఉద్యమ నౌక
ఆంగ్లేయుల నెదిరించిన
స్వాతంత్ర్యపు దీపిక
పరాయిాల గుండెల్లో
మర ఫిరంగి పోలిక
శిరమెత్తిన స్వేచ్ఛకు
నీ పిలక ప్రతీక
నీ బోసి నవ్వే కదా
భరతజాతి జ్ఞాపిక.
నీ మార్గం

బాపూ ! నీ సందేశం
జాతికి అది ఆదర్శం

పరిసరాలు శుభ్రమైతె
పల్లెసీమయే స్వర్గం
పాడిపంట వర్ధిల్లితె
అన్నపూర్ణ ఆ దేశం
పల్లెలు సమృద్ధిగుంటె
అదే రామ రాజ్యం.
స్వాతంత్ర్య సారథి


నిన్ను చూసి మురిసింది
భరతావని గాంధీతాత
నీ బోసినవ్వు చూసి
మైమరచింది గాంధీతాత
అలుపెరుగని యోధుడవు
వీరుడవు గాంధీతాత
స్వాతంత్ర్య రథానికి
సారథివి గాంధీతాత
ఈ విశాల విశ్వంలో
ధృవతారవు గాంధీతాత
అస్తమించని సూర్యుడివి
నువ్వేగా గాంధీతాత
స్వాతంత్ర్యేచ్ఛకు నిజమగు
అర్థానివి గాంధీతాత
జన హృదయ విజేతవు
మహాత్ముడవు గాంధీతాత.
బాలల తాత

బాలల తాతా బాపూజీ
బంగరు నేత బాపూజీ
బోసి నవ్వుల బాపూజీ
పిల్లల పాపల గాంధీజీ
కొత్త దేవుడవు బాపూజీ
సత్యమూర్తివి గాంధీజీ
రాముడు నీవే బాపూజీ
రహీము నీవే గాంధీజీ
శాంతి దూతవు బాపూజీ
క్రీస్తు ఏసువు గాంధీజీ
కరుణా సాంద్ర బాపూజీ
ఖద్దరు నేతవు గాంధీజీ
బాలల తాతా బాపూజీ
బంగరు నేత గాంధీజీ




150 YEARS OF CELEBRATING THE MAHATMA


చాటిచెప్పి నిలిచాడు
మనుషుల్లో మహర్షి
మహనీయుడు అతడు
భరతజాతి మెచ్చిన
గాంధీ మహాత్ముడు.
మౌని



సబర్మతి మౌనివి
సహకార జ్యోతివి
చేయి చేయి కలిపి
సాగాలని చాటితివి
సత్యాగ్రహ ఆయుధం
చేతపట్టి నిలిచితివి
సహాయ నిరాకరణ
ఉద్యమంగా మలచితివి
మానవులను నడిపించగ
మహిలోన వెలసితివి



రఘుపతి రాఘవ రాజారాం!
రఘుపతి రాఘవ రాజారాం
పతిత పావన సీతారాం ॥రఘు॥
ఈశ్వర్ అల్లా తేరోనాం
సబ్‌కో సన్మతి దే భగవాన్ !
సుందర విగ్రహ మేఘశ్యామ్
గంగా తులసీ సాలగ్రామ్ ॥సుందర॥
రామరామ జయ రాజారామ్
రామ రామ జయ సీతారామ్
రఘుపతి రాఘవ రాజారాం
పతిత పావన సీతారాం ॥రఘు॥



ఆచరణం నీ మార్గం
సదా మాకు ఆదేశం
'సత్యమునే పలకాల'ని
చాటించి చెప్పినావు
ఆచరించి చూపించి
ఆదర్శం అయ్యావు
మద్యం మాంసాలు
ముట్టవద్దు అన్నావు
సాత్వికమగు మార్గాన్ని
పాటించి చూపావు
ఒక చెంప కొడితే
మరో చెంప చూపమని
బోధించి చెప్పావు
ఆదర్శంగా నిలిచావు.
రామ రాజ్యం

పల్లెటూర్లు దేశానికి
ప్రగతి పట్టు గొమ్మలు
గాంధితాత ఆశించిన
గ్రామరాజ్య కేంద్రాలు
పల్లెలు బాగుంటేనే
సంపదలు, సౌభాగ్యం
వృత్తులన్నీ సాగితేనే
ఊరంతా ఉత్సవం
సక్రమంగ నిర్వహిస్తె
ప్రతిగ్రామం ఆదర్శం

## మహాత్ముడు

మనలో ఒకడు మహాత్ముడు
మనలాగే మానవుడు
భూమి మీద నడిచినాడు
మన కాలపు బుద్ధుడు
ధర్మపథం మార్గమని
నమ్మి ఆచరించాడు
సత్యదీక్ష ధ్యేయంగా

శాంతి యుద్ధ వీరునివి
సత్య ధర్మ మార్గానివి.
సత్యాగ్రహ ఆశ్రమాలు


సత్యాగ్రహ ఆశ్రమాలు
సమతకు సందేశాలు
కస్తూర్బా – గాంధీజీ
కలల కార్యక్షేత్రాలు
కులమత భేదాలు లేక
కలిసి ఉండు నిలయాలు

## సూర్యుడు



– డా. పత్తిపాక మోహన్ (56) బాలల తాతా బాపూజీ –

సౌరాష్ట్రన ఉదయించె
స్వాతంత్ర్య సూర్యుడు
పుత్లీబాయి–కరంచంద్
గాంధీల సుపుత్రుడు
పారతంత్ర్య చీకటిని
తొలగించిన భానుడు
అహింసతో స్వాతంత్ర్యం
సాధించిన వీరుడు
జాతినంత కలిపినట్టి
జన జాగృత ధీరుడు
అహింసయను అయుధాన్ని
చేతపట్టి నడచినాడు
శాంతిమంత్రమును జపించి
జనులకు బోధించాడు.



## గాంధీ కథ
### ( గాంధీ గేయ కథ)

వాయువ్య భారతాన
ఉదయించెను భానుడు
భరత జాతికే పితగా
వెలిగిన అసమానుడు

మనిషిగనే పుట్టినాడు
మనీషిగా మారినాడు
స్వాతంత్ర్యం సాధించి
చరితార్థుల చేరినాడు

రాష్ట్రం గుజరాతున
పోరుబందరు నగరాన
పేరుగాంచినట్టి పెద్ద
వ్యాపారుల కుటుంబం
పుత్లీబాయి–కరంచంద్
పుణ్య దంపుతలకు
పుట్టినాడు బాలుడు
గాంధీ మహనీయుడు

పదునెనిమిది వందల
అరవై తొమ్మిది వత్సరపు
అక్టోబరు నెల రెండవ
తేదీ మహా పుణ్యదినం

ముద్దుల ఆ బాలుడు
పుత్లీబాయి గారాల
పట్టిగా వెలిగినాడు
భావి భరత వీరుడు



'గాంధీ' అతని ఇంటి పేరు
'మునియా' మరి ముద్దుపేరు
'మోహన్‌దాస్ కరంచంద్
గాంధీ' అని పూర్తి పేరు
ఇంటిలోన చిన్నవాడు
అతిగ ప్రేమగొన్నవాడు
బాల్యమంత ఆడిపాడి
జల్సాగా గడిపినాడు

తల్లితండ్రులను మిన్నగ
తలచి గౌరవించెను
పెద్దలమాటలు మనమున
పెన్నిధులుగ తలచెను

బడిలోనూ, గుడిలోనూ
కన్నతల్లి ఒడి లోనూ
సత్య ధర్మ దీక్షలను
సతతము పాటించెను

వేసెను చెరగని ముద్రను
శ్రవణకుమారుని గాథ



సత్యమహిమ తెలియజేసె
సత్య హరిశ్చంద్ర గాథ
సత్యమునే పలకాలను
తల్లి మాట వేదంగా
బాల్యంలోనే ఆచరించి
ఉత్తమంగ నిలిచెను

హరిశ్చంద్ర నాటకం
బోధించిన సత్యపథం
నిజ జీవనయానంలో
తెచ్చిపెట్టె సంకటం

వచ్చెను విద్యాధికారి
పాఠశాల కొక్కనాడు
ఉల్లేఖ పరీక్ష పెట్టే
పిల్లలను పరీక్షించగ

ఒక పదాన్ని తప్పురాసె
ఆ పరీక్షలో విద్యార్థి గాంధీ
చూసి రాయమని చెప్పెను
అతని గురువు అది చూసే
గురువు ఎంత చెప్పినా
నకలు కొట్టలేదు గాంధి
మాట తప్పలేదు గాంధి
మడమ తిప్పలేదు గాంధి



గుడిపెట్టి చదివి నిలిచె
చదువుల్లో మేటిగా
పేరుగాంచె పలువురిలో
మంచితనం సాటిగా

పదేండ్ల పసి ప్రాయంలో
అస్పృశ్యత నెదిరించెను
పాకీపని వారి నేల
తాకొద్దని ప్రశ్నించెను

చదువులెన్నొ చదవాలని
చిరకాలపు కోరిక
మనసుంటే మార్గమదే
కనిపించును తప్పక
పదమూడేండ్ల వయస్సున
జరిగింది వివాహం
కస్తూర్బా–గాంధీలది
ఆదర్శం దాంపత్యం

ఇంగ్లాండుకు వెళ్ళాలని
లండన్‌లో చదవాలని



యువ గాంధీ ధ్యేయం
అడ్డు వచ్చే ఆచారం

సముద్రయానం తగదని
పెద్దల అభ్యంతరం
హితైషీ మాన్జీ దవె
చక్కదిద్దె వ్యవహారం

తల్లితోడ మాటలాడి
అన్నలతో యోచించి
మంచిని బోధించి
మార్గమును చూపించెను
మద్యం మాంసం మహిళల
తాకకూడదని కోరెను
మూడు ప్రమాణాలు చేయించి
అనుమతిని ఇప్పించెను

బేచర్జీ స్వామిజీ కి
మాట ఇచ్చినాడు
చెడు వ్యసనాలను అంటనని
ప్రమాణం చేసినాడు

ఆయన సలహా మేరకు
అనుమతించి పెద్దలు
ఇంగ్లండుకు పంపినారు
బారిష్టరు చదువుకు

నియమ నిష్టలాచరించి
శ్రద్ధతోడ చదివినాడు
బారిష్టరు పట్టాతో
జన్మభూమి చేరినాడు
ఆత్మీయుల సలహాలతో
మిత్రుల సూచనలతో
న్యాయవాద వృత్తిచేయ
నిశ్చయించుకొనెను గాంధి



బారిష్టరు వృత్తికొరకు
దక్షణాఫ్రికా చేరినాడు
అచటి భారతీయుల
కడగండ్లు చూచినాడు


కదిలిపోయి ప్రభుతపైన
కత్తిదూసి నిలిచాడు
భారతీయ సమాజాన్ని
జాగృత మొనరించాడు

అచటి భారతీయుల
కడగండ్లు చూచినాడు
నిలువెల్లా చలించినాడు
పోరాటానికై నడిచాడు
అందరినొక తాటిపైకి
తెచ్చి సంఘటితం చేసి
హక్కులకై పోరాటం
చేయాలని చాటినాడు

తెల్లవారి చట్టాలను
ధిక్కరించె ధైర్యంగా
ఇక్కట్లు ఎదురైనా
మొక్కవోని స్థైర్యంగా

అవమానాలను భరించి
హక్కుల సాధనకై
నడుంకట్టి నడిచె ప్రభుత
అమీతుమీ తేల్చుటకై

రంగురూపు భేదాలతో
తెల్లవారితో కూర్చోవద్దని
రైలుపెట్టెలోంచి బయటకు
గెంటి వేసారు గాంధీని
రైలులోన అవమానం
రగిలించెను గాంధీని
మూడవ తరగతి పెట్టెలో



మన వకీలు ప్రయాణం

బారిష్టరు తానైనా
భరించెను అవమానం
ఉద్యమించి నిలిచి
స్థాపించె ఫినిక్స్ ఆశ్రమం

నల్లజాతి చట్టాలకు
ఎదురు నిలచినాడు
జైలు చేరి గురువై
పాఠాలు నేర్పినాడు

సత్యాగ్రహమను మాటకు
పర్యాయం గాంధీ
దక్షిణాఫ్రికా ఖండం
దానికయ్యె నాంది
సత్యాగ్రహ దీక్షనే
అతని చేతి ఆయుధం
నల్లజాతి ఉద్యమాని
కతడే ఒక పతాకం

స్వేచ్ఛా వాయువుల కొరకు
తపించెను నిరంతరం
ఆశయ సాధన కొరకై
శ్రమించెను అహరహం



అతని నిరాడంబర జీవితం
అవని జనుల కాదర్శం
అఖిల మత ప్రార్థనలకు
కేంద్రమతని ఆశ్రమం

సహచరి సహకారంతో
విజయాలు వరించగా
అహింసయే దుద్దుకర్రగా
సాయుధుల నెదిరించాడు
జన్మభూమి భరతధాత్రి
దాస్య శృంఖలాలు
అతనిని కదిలించగ
తరలి మోపె నిచట కాలు



– డా. పత్తిపాక మోహన్ (30) బాలల తాతా బాపూజీ –

దేశమాత విముక్తికై
అడుగు లేసినాడు
ఆంగ్లేయుల నెదిరించగ
నడుం కట్టినాడు

పల్లె పల్లె తిరిగి పేద
ప్రజల కలిసినాడు
వారిలోన తానొకడుగ
కలిసి మెదిలినాడు

కొల్లాయి గట్టెను
చేత కర్ర బట్టెను
గుండు పిలకలతో
రూపం మార్చుకొనెను
దేశమంత కలియతిరిగి
చైతన్యం నింపినాడు
తెల్లదొరల నెదిరించి
స్ఫూర్తిని నింపినాడు

ఎల్లెడలా అసమానత
పేదరికం చూసినాడు
కులమతాల వ్యవస్థనే
కారణమని తలచినాడు

అంటరాని తనమన్నది
అమానుషం అన్నాడు
అస్పృశ్యత నిర్మూలన
అవసరమని ఎంచినాడు

దళితజనుల ఉద్ధరణే
ధర్మంగా తలచినాడు
అంటరాని వారు కాదు
హరిజనులని పిలచినాడు



డా. పత్తిపాక మోహన్ (28) బాలల తాతా బాపూజీ –

చేతి వృత్తులే దేశపు
ప్రగతికి సోపానాలని
ఆర్థిక పరిపుష్టి ఉంటె
ఆత్మగౌరవం కలదని

కదురూ రాట్నం రెండూ
కదిలితేనే స్వర్గం
మనుషులంత ఒకటిగా
మెదిలితేనే విజయం

రాట్నంపై వడికి
చరఖాపై నూలు తీసి
స్వదేశీయ అభిమానం
చాటి చెప్పినాడు

స్వదేశీ వస్తువులు వాడాలి
విదేశీ వ్యామోహం వీడాలి
అని పరదేశపు వస్తువులను
దహనం చేయించినాడు
పన్నులతో ఆంగ్లేయులు
ప్రజలను పీడిస్తుంటే
ప్రతిఘటించి ప్రజావళిని
జాగృత మొనరించాడు

ఉప్పు పన్ను నెగవేయుట
ఉద్యమంగ మార్చినాడు
ఉప్పును పండించ 'దండి'
వరకు నడిచినాడు

ఉత్తర బీహారు లోని
చంపారన్ జిల్లాలో
నీలిరంగు పండించే
రైతన్నల దీనగాథ విని

గాంధీ చలించినాడు
వెంటనె ఉద్యమించాడు

మోటహరి టౌనులోన
రైతులకై తపించినాడు
భారతీయ ప్రజలందరి
క్షేమమె తన ధ్యేయమని
ఆంగ్లేయుల కెదురునిల్చి
దమననీతి కసిరినాడు

రోగులు అనాథలకు
సేవయే ఉత్తమమని
కుష్ఠువ్యాధి గ్రస్తులను
చేరదీసి సేవ చేసాడు

అనారోగ్య పీడితులకు
అనాథలకు అభాగ్యులకు
సేవచేయనెంచి చేర
దీసి క్షేమమరసినాడు

ప్రజలను చేతన్యపరచ
పత్రికలను స్థాపించెను
తన మాటను, బాటను
వ్యాపింప జేసెను
రౌలట్ చట్టాలు
అణిచివేత ఆజ్ఞలు
భారతీయులెందరినో
కలిచివేయ సాగినవి

కాంచరబ్ సత్యాగ్రహ
ఆశ్రమాన్ని స్థాపించెను
సామాజిక స్థాఘిక
సేవలెన్నొ జరిపించెను

కోటానుకోట్ల జనులు
తనమార్గం నడవగా
స్వాతంత్ర్యపు కాంక్షతో
దేశమంత రగిలింది

ఆంగ్లేయుల గుండెల్లో
ఫిరంగులు మోగగా
ఇంగ్లాండు సీమదాక
ఉద్యమవార్త చేరెను
సంపూర్ణ స్వరాజ్యం
భారతీయులకు మేలని
ప్రతిఅడుగు దేశ
విముక్తికై వేసెను

లాల్ బాల్ పాల్
ఎందరొ మహనీయులు
నడిచినట్టి బాటలో
సాగినాడు గాంధీ

వేలాదిగ అనుచరులు
వెంటవచ్చి నడవగా
ప్రతి అడుగు దేశ
ముక్తికొరకు వేసెను

జవహరుడు రాజేంద్రుడు
సర్దార్ వల్లభ భాయ్
సహచరులై తోడు నిలువ
ఉద్యమాన్ని నడిపినాడు
తెల్లదొరల దమనకాండ
నరికట్ట సహాయ నిరాకరణ
ఉద్యమాన్ని చేపట్టి
ముందు తాను నిలిచెను

స్వాతంత్ర్యోద్యమ దిశగా
క్రాంగెసును కదిలించి
యావద్భారత ప్రజలను
ఒక్కతాటిపై నిలిపెను


పందొమ్మిది వందల
నలభై యేడు ఆగస్టు
పదిహేనున మనకు
సిద్ధించెను స్వాతంత్ర్యం


ఎర్రకోట పైన
త్రివర్ణ పతాకం ఎగరగా
స్వతంత్ర్య దేశమై
భారతావని వర్ధిల్లెను
అహింసా మార్గంలోనే
సత్యాగ్రహ దీక్షచేసి
స్వాతంత్ర్యం సాధించిన
మహామహుడు గాంధీజీ

పంతొమ్మిది వందల
నలభై ఎనమిదవ వత్సరం
జనవరి ముప్పయ్యవనాడు
ఉదయం ప్రార్థనా సమయం

నాథూరామ్ గాడ్సే తూటాకు
నేలకొరిగెను గాంధీ
స్వాతంత్ర్య ఫలాలను
చూడకనే కన్నుమూసె గాంధీ

నేటికి గాంధీ పుట్టి
నూటా యాభై యేండ్లు
జై అందాం అందరమూ
బతికినన్ని నాళ్ళు.





## నా గాంధీజీ-నా దేశం-నేనూ

గాంధీ పుట్టిన దేశమే ఇది
మహానీయులను కన్న మహత్తర దేశమిది.
గాంధీజీ కలలను సాకారం చేసే దేశమే ఇది
స్వదేశీయునికి పట్టంకట్టే దేశభక్తికి నిలయమిది
మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరిగే దేశమిది
సత్యం, అహింస, సామర్థ్యాలకు నిలయమిది.
క్షమ, సద్గుణం, సౌహార్ద్రం, సమానత్వమే
ప్రాదిపదికగా మానవత్వం వెల్లివిరిసే ఈ దేశం
నా గాంధీ కోరుకున్న దేశమే. .

నీతి, నిజాయితీ, చిత్తశుద్ధి, కలిగిన
గాంధీజీ తిరుగాడిన మహత్తర ప్రదేశమిది.
నాది వేద భూమి, నాది కర్మ భూమి,
నాది ధర్మ భూమి,
నా దేశం, నా గాంధీ, నా స్వరాజ్యం,
నాకు ముఖ్యం,
నేనూ, నా గాంధీజీ పుట్టిన
నా మాతృభూమి నాకు ప్రాణం.

– డా॥ పులివర్తి కృష్ణమూర్తి
సెల్:9949092761

## జాతి పిత నీకు జోత

పుట్టాడు గుజరాతులో గాంధితాత
పట్టాడు న్యాయపట్టానుతన చేత!
పుతలీబాయి కథలు గుండెలో పోత
నాయకుండైనాడు మనగాంధి తాత!

సత్యాగ్రహము పట్టె మనగాంధితాత
గద్దెపై దొరలకే అదిగుండె కోత!
శాంతి సందేశాలకే గొప్ప దూత
పులకించి పోతుంది మన భరతమాత!

శాసనోల్లంఘనను చేసెమనతాత
పరదేశ వస్త్రాలు కాల్చమనె తాత
ప్రతియింట రాట్నాన్ని తిప్పమనె తాత
రారండి!జాతిపితకిదుదుమో జోత!

మరుగుదొడ్లను కడిగె మనగాంధితాత
హరిజనులనింటిలో పెంచె మనతాత
కుష్టువ్యాధిగ్రస్తులను సాకె తాత!
నడక ఆరోగ్యమనె మన గాంధితాత!

సమయపాలన తప్పడో గాంధి తాత
హింసపూనిన ఒప్పడో గాంధి తాత!
ఎన్నిదీక్షలు బూనెనో గాంధితాత!
స్వాతంత్ర్యసమరాన మన గాంధి తాత!

గ్రామ స్వరాజ్యాన్ని కోరెమన తాత
ఉచిత నిర్భందవిద్యను నూరె తాత
సారాదురాచారమన్నాడుతాత
భారతీ పుత్రులకు స్వేచ్ఛాప్రదాత!


–కిలపర్తి దాలినాయుడు
7780589336

## అజరామర మై...

సమతను పంచాడు
శాంతి మార్గాన పయనించాడు
మమతను పెంచాడు
మానవతను ప్రదర్శించా డు
అసమాన త్వాన్నీ నిరసించా డు
నీతి న్యాయం దర్మాలకై జీవించాడు
శ్వేత జాతిని ఎదిరించాడు
భారతమ్మ బానిస సంకెళ్లను భళ్ళున
తెంచాడు
అహింసను బోధించాడు
అసత్యాన్ని పల్కొద్దన్నాడు
అన్యాయా న్నీ ఎదిరించాడు
నిరాడంబరత ను పాటించాడు

స్వదేశీ యత ను ప్రేమించాడు
పల్లె సీమల సౌభాగ్యాన్ని కాంక్షించా డు
భారతీ యుడంటే త్యాగానికి
నిస్వార్థానికి నిదర్శనమని చాటాడు
జాతి పితగా ఎదిగాడు
బోసినవ్వుల బాపూగా పసి హృదయాల్లో
సైతం ఒది గాడు
నిజంగానే నేటికీ మువ్వన్నెల పతా కమై
నింగికెగ సి రెప రెప లాడుతున్నా డు
అందుకే ఆయనే నిజంగా భారతీయుడు
మనకందరికీ ఆయనే సదా పూజ్య నీయుడు.

–దోసపాటి.సత్యనారాయణ మూర్తి.
9866631877.



## బాపూజీ!! నీ జన్మదినం మాకు సుదినం

మహాత్మా నీ జీవితమంతా
భరతమాత సేవ లోనే గడి పావు!
స్వరాజ్య సాధన కోసం
ఎన్నో ప్రయోగాలు చేపట్టి నావు
చేపట్టి నావు ఎన్నో ఉద్యమాలు!
సత్యాగ్రహమే ఆయుధమని
ధర్మ మార్గములు చూపించావు!
హింసను అణచివేసి
తెల్లదొరలను పారద్రోలి
స్వరాజ్యం సంపాదించావు!
స్వేచ్ఛ జీవితాలు గడపాలని
స్వేచ్ఛ హక్కును పొందాలని
అధర్మాల ను అన్యాయాలను
తరిమికొట్టాలి అన్నావు

నీతి నిజాయితీ గా ఉండాలని
అందరిలో వెలుగులు పంచాలని కృషి చేశావు
పేదరిక నిర్మూలన ధ్యేయం అని
కులమతాలకు తావులేదని చెప్పావు
కలసిమెలిసి నడవాలని
శాంతి సంఘాలు స్థాపించా వు
దేశ ప్రగతికి కృషి చేయాలని
సామ్యవాద సంస్థ కావాలని
దేశానికి ప్రాణాలర్పించి
యువతకు మార్గదర్శకమయ్యావు!
ఓ !బోసినవ్వుల బాపూజీ
నీ జన్మదినం మాకు సుదినం!!

–డా ॥ కర్నాటి లింగయ్య
9515298610

## గాంధీ ! నీవు మళ్ళీ పుట్టొద్దు.......

గాంధీ !
నీవు మళ్ళీ పుట్టొద్దు
ప్రపంచమంతా ప్రళయంతో నిండింది
నీవుకన్నకలలన్నీ కల్లలైపోయాయి
రాజ్యాంగమే రణరంగమైంది
రామునికి నిలువనీడలేదు
వీధికొకరావణుడు పుట్టుకొస్తున్నాడు
అమాయక ప్రజలకు
ఛితిని పేర్చే క్రూర ప్రపంచమిది
గాంధీ!
నీవు మళ్ళీ పుట్టొద్దు
రాజకీయ రాక్షస కృత్యాలు

అక్రమాలు చేస్తున్న విలయతాండవం
నీకళ్ళు చూడలేవు
నీ మనసు తట్టుకోలేదు
డబ్బుకోసం ఎంతనీచానికైనా
దిగజారుతుంది ఈ లోకం
పట్టపగలే పైశాచిక చర్యలు
నట్ట నడివీధిలో మారణహోమాలు
అత్యాచారాలు, ఆక్రందనలూ
ఈ పాప కూప ప్రపంచంలో
గాంధీ!
నీవు మళ్ళీ పుట్టొద్దు.

–మల్లెఖేడి రామోజీ
6304728329

## యుగపురుషుడు గాంధీ

భరతమాత బిడ్డల
బ్రతుకును చూశాడు
అడుగడుగునా
పాలకుల దుర్మార్గం
కంటి ముందర కనిపించింది
బాధ కలిగింది
బాధ్యత పెరిగింది
బానిస బ్రతుకుల విముక్తి కోసం
సత్యా, అహింసలే ఆయుధాలుగా
సమరం సాగించాడు
సత్యాగ్రహ దీక్ష చేశాడు

ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తి నింపాడు
రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యము
గుండెల్లో వణుకు పుట్టించాడు
నూటికో కోటికో ఒకరు
యుగసంధిలో జన్మిస్తారు
నీవంటి యుగపురుషులు మహాత్మా
నిజంగా నీవుయుగపురుషుడవే
జాతిపిత గాంధీ మహాత్మా

–జాధవ్ పుండలిక్ రావు పాటిల్
9441333315



బానిస బత్తులకు విముక్తిగీతమై
అందరి గుడిసెల్లో పొడ్సిన తొలిపొద్దు
బానిసతత్వం తెంచిన వేకువకిరణం గాంధీజీ
-బోల యాదయ్య, 99122 06427

సత్యం,అహింసల్నే ఆయుధాలుగా చేసి
భరతమాత శృంఖలాలను బద్దలు కొట్టినవాడు
స్వేచ్ఛావాయువులనిచ్చిన మహాత్ముడు గాంధీ
-పెసరు లింగారెడ్డి, 9010292500

సంపదపోయినా చింతింపబోవకంటూ
రోగాలపాలైన కొంత బాధపడాలన్నాడు
శీలం ఏనాటికీ కోల్పోవద్దన్నది గాంధీమాట
-చివుకుల శ్రీలక్ష్మి, 9441957325

పోరుబందరు గడ్డపై పొద్దుపొడిచి
పోరుబాట నడచిన వెలుగు సూర్యుడు
శాంతిసందేశ స్వచ్ఛాగ్రహి గాంధీజీ
-సైదులు ఖేతావత్,9492956438

భారతమాత శృంఖలాలను తొలగించి
మాతృభూమికి స్వేచ్ఛను కల్పించాడు
జన్మను సార్థకంచేసుకున్న మహనీయుడు గాంధీ
-కె. సువర్ణాదే,9963222178

మానవత్వమే ఊపిరిగా జేసుకుని
సమానత్వమే మమతాశయంగా జీవించాడు
స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడు గాంధీజీ
గన్నోజు శ్రీనివాసాచారి, 8555899493

మాతృభూమి సంరక్షణను కాంక్షిస్తూ
భారతమాత బానిససంకెళ్ళను తొలగించాడు
భారత జాతిపిత బాపూజీ మహాత్మాగాంధీ
శ్రీమతి శాంతారెడ్డి, 8008177325

పుత్లీబాయీ కరంచందుల పూజాఫలంగా
మోహనదాసుడు ప్రభవించి ప్రజలకు దాసుడయ్యాడు
భారతదేశ స్వేచ్ఛాపోరులో మకుటాయమానం గాంధీ
-ఎస్. విజయలక్ష్మి, 7989128907

రోజూ చేతులు మారి గుండెజేబులో దాగి
బడుగుజీవుల బతుకువెతలో దీపమయ్యాడు
అందరిలో గుండెధైర్యాన్ని పెంచాడు గాంధీ
-పుట్టి గిరిధర్, 9491493170

సమాజ పునర్నిర్మాణానికి విద్య అవసరమంటూ
రాజకీయ, సాంఘిక, ప్రగతికి ఆనవాళ్లయ్యాడు
విద్యయే బాపూజీ సత్యగ్రహ ఆశయం
-సుంకరి బసవరాజప్ప, 9603834634

అహింసా సిద్ధాంతాన్ని బలంగా నమ్మి
అమరుడైన మహోన్నతుడు గాంధీజీ
అహింసా పరమోధర్మః అని చాటిన గాంధీజీ
-సృజామి, 8639260193

అహింసనే ఆయుధంగా మార్చుకుంటూనే
హింసను త్యజించమని బోధించినవాడు
బాపూజీ సత్యాన్ని ఆచరించిన సత్యవంతుడు
-సత్యనీలిమ, 9502156813

దైవమ్ మానుష రూపేణయని దర్శించి
నిత్యనైమిత్తిక నిజ తపోభ్యుదయ పథగామయ్యాడు
నిఖిలార్థ సాధనకు నిలువెత్తు విగ్రహం గాంధీ
-రాజశేఖర సిద్ధాంతి, 9441168368

సాయుధపోరాటానికి దూరంగా ఉంటూనే
సావధానంగా స్వాతంత్రం కొరకు పోరాడాడు
గొప్ప పోరాటయోధుడు మహాత్మాగాంధీజీ
-సునీత బండారు,9440671530

కరంచంద్ పుతిలిబాయిల ముద్దుబిడ్డవుతూ
బానిససంకెళ్లుతుంచి అందరి హృదయాల్లో నిలిచాడు
స్వదేశీవస్తువులకు విలువ పెంచిన అసమాన్యుడు గాంధీ
-వై. లక్ష్మీరాజేందర్, 9849952158

సత్యహరిశ్చంద్రుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటూ
సత్యాగ్రహదీక్షలను కొనసాగించి విజయమొందాడు
సత్యమే దైవమని ఆరాధించాడు గాంధీజీ
-నందిగామ కిశోర్ కుమార్ ,9347229036

సత్యాహింసలకు శాంతి సహనాలకు ప్రతీకగా నిలిచి
జనసంద్రాన్ని వజ్రాయుధాలుగా మలుచుకున్నాడు
మహోజ్వల స్వాతంత్ర్య ఉద్యమదీప్తి గాంధీజీ
-వేమూరి కమలాకర్ సుజాత,8801197747

నిరంతరం సత్యాన్ని పలకమంటూనే
అసత్యానికి ఇలలో తావులేదన్నాడు
సత్యమేవ జయతే గాంధీజీ నినాదం
-యలమర్తి అనురాధ, 9247260206

కత్తుల ఈటలు చేతపట్టకోకుండానే
స్వాతంత్ర్య సమరానికి కాలుదువ్వాడు
కామిత ప్రదాత మన గాంధీతాత
-ఆర్. చెన్నయ్య,9441615293

పోరుబందరులో పుడుతూనే
స్వాతంత్ర్యం కోసం పోరుబాట చేపట్టాడు
పోరాటయోధుడు మహాత్మా గాంధీజీ
-వలిపే లక్ష్మీ నరసింహ శర్మ, 9490911217

స్వాతంత్ర్య దీక్షతో పోరాట కాంక్షతో
ఆశయాలను ఆదర్శాలను వీడలేదు బాపూజీ
మహాత్ముల దృఢసంకల్పం వజ్రం కంటే గట్టిది
-జాగరపు శంకరరావు, 8074861324

జగతి పై నిత్యం నిజాన్ని మాత్రమే పలకాలని
అబద్ధాన్ని దరిచేర్చ వద్దన్నాడు
సత్యాన్నే పలకాలనేదే గాంధీ నినాదం
-లయన్ శివాజీ పట్నాయక్, 7995681836

ఓర్పు సహనాలకు మారుపేరుగా నిలచి
అహింసా మార్గంతో దేశాన్ని నడిపించింది
దేశపురోభివృద్ధికి అహింసామార్గమే ఆలంబనన్న గాంధీజీ
-నన్నపురాజు విజయశ్రీ, 9100439884

స్వాతంత్ర్యకాంక్షను మదిమదిలో రగిలించి
బ్రిటీష్ వారిగుండెల్లో సింహస్వప్నమయ్యాడు
అందరికీ ఆదర్శం మహాత్మాగాంధీ పోరాటతత్వం
-లలితారెడ్డి, 9704699726

గాంధీ భారతీయులందరిచే గౌరవింపబడుతూనే
ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడయ్యాడు
ఇలలో మహాత్ముడిగా పేరెన్నికగన్నవాడు గాంధీజీ
-మమత ఐల, 9247593432

సత్యాగ్రహంతో పోరాటవిధానాన్ని అమలుపర్చి
భారతీయులపై జరిగే అన్యాయాలను ప్రతిఘటించాడు
కార్మిక పక్షాన నిల్చిన మేరునగధీరుడు బాపూజి
-సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, 9491357842

అహింస ఆయుధాన్ని ధరించి భారతజాతిని
దాస్యవిముక్తి కోసం జాగృతి చేసినవాడు
నిద్రాణమై ఉన్న జాతికి మేలుకొలుపు గాంధీజీ
-వాసరచెట్ల జయంతి,9985525355

అహింసనే ఆయుధంగా మలచి
తెల్లదొరలను తరిమికొట్టిన ధీరుడు
శాంతిదూత మన బాపూజీ
-అయిత అనిత, 8985348424

భారతాంబ బొందిన పుణ్యవరమైన గాంధీజీ
సత్య ఆచార సిరులతో సంచరించిన ఘనుడు
సభ్యసంస్కార గుణముల సచ్చరితుడు గాంధీజీ
-ఈరబత్తిని రవి, 8080336648

గాంధీయిజంలో నిజమన్నది ఉంటూనే
అందరూ ఆచరించాలన్నది గాంధీ అభిమతం
భవిష్యత్తుకు గాంధీయిజం మూలధనం
-జోగులాంబ, 9885754656

పరాయిపాలన విముక్తికోసం పోరాడుతూనే
ఓడిపోతామనే భయం వద్దన్నాడు
గాంధీ వెనుకడుగు వేయని నాయకుడు
-కె. కృష్ణవేణి, 9948948787

బతుకు అంధకారమై అగమ్యగోచరమైనప్పుడు
మహాత్ములు ఉద్భవించి దుష్టశిక్షణ గావిస్తారు
కలియుగంలో కారణజన్ముడిగా ఉద్భవించాడు గాంధీజీ
-యం. వీరకుమారి, 8374728321

నిరాడంబర జీవితానికి నిదర్శనము తానై
ఎంతో మందికి స్ఫూర్తి నిచ్చిన మార్గదర్శకుడు
గాంధీజీ ఆచరణలో ఆదర్శనీయుడు
-భైరోజు రాజశేఖర్,94417 60015

పోరుబందరు పురిలో పూసిన
మచ్చలేని మల్లెపువ్వతడు
శాంతికే శాంతం నేర్పిన గుణశాలి గాంధీజీ
-రాసమోళ్ల చంద్రయ్య,7981781349

అహింస అనే ఆయుధాన్ని చేతపట్టి
హింసను వీడి యుద్ధాన్ని గెలిచిన శాంతిదూత
అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహాత్ముడు
-పోలె వెంకటయ్య,9951914867

తెల్లదొరల దురాక్రమణ దుశ్చర్యల ధిక్కరించి
విదేశీ వస్తు బహిష్కరణలను చేసినాడు
చేనేతవస్త్రాలను ధరించి దేశభక్తి చాటినాడు
బాపూజీ
-వి.వి. కామేశ్వరి, 7799686600

భారత స్వాతంత్రనౌకకు చుక్కానవుతూ
సత్యఅహింసలను ఆయుధాలుగా వాడాడు
భారతజాతి దైవం మన మహాత్మాగాంధీ
-రావడ కృష్ణకుమా, 8985906048

సత్యం అహింసా సిద్ధాంతాలతో
భరతజాతిని ఏకం చేసినవాడు
భారతీయ కీర్తి కిరీటం బాపూజీ
-గాండ్ల వీరమణి,9912540101

నిరంతరం ధర్మం వెంట నడిస్తేనే
నీతి ఎప్పుడూ నీడగా అనుసరిస్తుంది
స్వాతంత్ర్యమనే ధర్మయుద్ధం గాంధీజీకే సాధ్యం
-డాక్టర్ తంగెళ్ళ శ్రీదేవిరెడ్డి
70956 18016

భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించడంలో
అహర్నిశలు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నాడుహో
వెలకట్టలేనిదిహోగాంధీజీ చూపిన తెగువహో
-సత్యరాజేష్, 7674072583

ఆసేతుశీతాచలానికి చైతన్యజ్యోతియై
సమరశంఖారావం ఊదిన యోధుడు
సత్యాగ్రహానికి నాందీవాచకం గాంధీజీ
-రామగిరి సుజాత, 9494050326

సత్యాహింసల కలయికే సత్యాగ్రహం ఐనపుడు
అన్యాయం ఏ రూపంలో నున్న ఎదిరించదగినదే
'సత్యాగ్రహం' అదొక జీవనశైలి
-గోరంట్ల సరస్వతి, 9490413308

కరడుగట్టి గడ్డగట్టిపోయిన హృదయాలను సైతం
అహింసాయుధంతో మెప్పించిన ఆధ్యాత్మికమార్గం
మనిషిలో మార్పుతేవడమే సత్యశోధకుని ఆశయం
-పి.వి. దుర్గాప్రసాద్, 9160691796

స్వరాజ్యం మన జన్మహక్కని చాటుతూ
సత్యాహింసల నిరసనజ్వాలను రగిలించాడు
భరతమాత దాస్యం తొలగించినవాడు బాపూజీ
-చాపరాల రమణిశ్యామ్, 91776 03725

విదేశీపాలన నుంచి విముక్తి కలిగించి
శాంతిమార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించాడు
పదవులను ఆశించని మహాత్ముడు మన గాంధీజీ
-యం. ధరణి, 9603372818

నభోమండలం మీద ఉదయించే ఆ మోము
బోసినవ్వులను కురిపించే నిత్య చందమామ
ఆ నవ్వుల వెన్నెల్లో తడిసిన గాంధీజీ ధన్యులు
-మాధవి సనారా, 8639491246

పోరుబందరున ప్రభవించిన
సత్యాహింసలు ఔదలదాల్చినవాడు
అందరికీ ఆదర్శం బాపూజీ
-డా. గౌరవరాజు సతీష్ కుమార్,
9866757278

మూడక్షరాల అహింస అనే ఆయుధంతో
ముచ్చెమటలు పట్టించిన యోధుడు
అహింసో పరమోధర్మః అన్నాడు గాంధీజీ
-కరిబుగత సత్యనారాయణ,
9440381864

గుజరాత్ లోని పోరుబందరులో జన్మించి
దేశప్రజలను పోరుబాటలో నడిపించాడు
పోరాటానికి మారుపేరుగా నిలిచాడు గాంధీజీ
-ఎస్.అర్జున్, 8466977140

సుపరిపాలన సామర్థ్యంపై అంచనావేసి
హక్కులపై అవగాహన కల్పించాడు
దేశప్రగతికి దిక్సూచి గాంధీజీ
-రవి చంచల, 8500330700

భారత స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలపై
పోరాటం చేసి సాధించి తీరాలన్న ఆకాంక్ష
భారత జాతికి శ్రీరామరక్ష గాంధీజీ
-తాటి కృష్ణ, 9966840872

సత్యహరిచంద్రనాటకం సత్యజీవిగా మలిచిందంటూ
సత్యం గొప్పతనాన్ని చాటి సత్పురుషుడైనాడు
జీవితాంతం నిత్యసత్యవ్రతాన్ని పాటించిన
మహాత్ముడు
-కపిలవాయి వెంకటేశ్వర్లు, 9494019898

గాంధీ జీవిత సర్వస్వాన్ని దారపోసినందుకే
భారత దేశానికి స్వాతంత్ర్యం లభించింది
దేశానికే ఖ్యాతి తెచ్చిన గొప్ప నేత గాంధీ
-రావూరి వనజ, 9491486275

ఆంగ్లేయులు భావోద్వేగాల తుపాకిలతో
మందుగుండు దట్టించి ప్రజలపై ఎక్కుపెట్టారు
రాక్షసత్వానికి పరాకాష్ట ఆంగ్లేయులు
-సర్ఫరాజ్ అన్వర్, 9440981198

కట్టె చేత పట్టుకొని కండ్ల జోడు పెట్టుకొని
నడివీధిలో నిలబడినవాడు కాదు గాంధీ అంటే
తెల్లదొరలను తరిమినవాడు మహాత్ముడు
-మొగుళ్ళ కురుమయ్య, 8639007520

ఆడంబరాలలో గొప్పతనం లేదంటూనే
జీవితంలో ఆచరించి చూపెట్టాడు
నిరాడంబరతకు ప్రతిరూపం గాంధీజీ
-శివార్చక విజయకుమార్, 7032875756

అహింసను ఆయుధంగా చేసుకొని
తెల్లవారినందరినీ గడగడలాడించాడు
ఆంగ్లేయులకు సింహస్వప్నం బాపూజీ
-డా. చీదెళ్ళ సీతాలక్ష్మి, 9490367383

స్వాతంత్ర్యదీక్షతో పోరాటకాంక్షతో
ఆశయాలను ఆదర్శాలను వీడలేదు గాంధీజీ
మహాత్ముల దృఢసంకల్పం వజ్రం కంటే గట్టిది
-నెల్లూరు వెంకటలక్ష్మి, 9491632232

కోరుకున్నది అందంగా తెచ్చుకోవడానికి
కత్తి లేని యుద్ధం చేయడం నేర్పావు
అహింసావాదం అపురూపమైన వేదం
-డా|| దార్ల రాఘవేంద్రా చారి, 9492991636

ఉప్పుచట్టాన్ని ఉల్లంఘిస్తూనే
జాతి జనులను జాగృత పరిచిండు
ఉప్పు సత్యాగ్రహి మహాత్మాగాంధీ
-ఉప్పరి తిరుమలేష్, 9618961384

బ్రిటీష్ పాలన విముక్తికోసం
చితికిన ప్రజలను చేరదీసాడు
దేశాన్ని కాపాడిన వీరుడు గాంధీజీ
-జక్కు కృష్ణమూర్తి గౌడ్, 9912328949

సత్యం అహింసలతో దోస్తీ చేసి
అంబరాన ఉన్న స్వేచ్ఛతో కరచాలనం చేసాడు
సత్యం అహింసల దారిదివిటి గాంధీజీ
-కమ్మరి శిరీష, 9666870191

సత్యం, అహింసలను ఆయుధాలుగా వాడి
బ్రిటీష్ సామ్రాజ్యాన్నే గడగడ లాడించాడు
స్వాతంత్ర్య పోరాటవీరుడు మన మహాత్మాగాంధీ
-డి. గాయత్రి, 9704055161

జాతిబిడ్డల బానిస సంకెళ్ళ విముక్తికై
భరతమాత తన కడుపున నినుగన్నది
తెల్లదొరల తరిమి తల్లిఋణం దీర్చిన పుత్రుడు
గాంధీ
-కడల శ్రీమంత్, 7660930838

జాతివివక్షత వ్యతిరేకతను దునుమాడుతూ
అఖండప్రజాగోళాన్ని కదిలించి మేల్కొల్పినాడు
పుడమితల్లి పొత్తిళ్ళలో ఒదిగిన జాతిరత్నం గాంధీ
-ఓర్సు రాజ్ మానస, 9849446027

అతను స్వాతంత్ర్య సంగ్రామానికి నడుము బిగిస్తేనే
అందరూ కలిసి కట్టుగా ముందుకు నడిచారు
భారత జాతి గర్వించదగ్గ నాయకుడు గాంధీ
-ధనాశి ఉషారాణి, 9121096397

ఆలోచింపజేసే సత్యశోధన ఆత్మకథ
ఎందరి జీవితాలనో ప్రభావితం చేసింది
గాంధీ జీవితమే మానవాళికి సందేశం
-చెన్న పద్మ, 7396267442

సామాన్య యువకునిగా కొన్నితప్పులు చేస్తూనే
మధ్యతరగతికి ఆదర్శమై నిలిచాడు గాంధీజీ
భారతీయ ఆత్మనే బాపూజీ ప్రతిరూపం
-ఎం. వి. ఉమాదేవి, 7842368534

స్వాతంత్ర్యంతో భారత జాతిజనులకు
స్వేచ్ఛను ప్రసాదించి ధన్యుడయ్యాడు
పరపాలన పాపం స్వపరిపాలన యోగం
-జాధవ్ పుండలిక్ రావు పాటిల్, 9441333315

రవి అస్తమించని సామ్రాజ్యాన్ని వణికిస్తూనే
సత్యం అహింస అనే ఆయుధాలతో యుద్ధం చేశాడు
భరతమాతకు పుట్టిన మహావీరుడు గాంధీ
-జుర్రు నారాయణ, 9494019270

సత్యశోధనను ఊపిరిగా చేసుకుంటూ
శాంతిసహనాన్ని ఆభరణాలుగా ధరించాడు
ప్రపంచం మెచ్చిన మహనీయుడు గాంధీజీ
-పురిమళ్ళ సునంద, 9441815722

పోరుబందరులో జన్మించి పోరుబాట పట్టి
జనసమూహంతో భరతమాతకు పట్టం కట్టిన మనీషి
కలియుగంలో పుట్టిన గొప్పమహాత్ముడు గాంధీ
-సముద్రాల శ్రీదేవి, 9949837743

సత్యం శాంతి అహింసలే నీ ఆయుధాలై
స్వాతంత్ర్యసాధనకు సాధనాలయ్యాయి
వలసపాలనను విముక్తిచేసిన మహాత్మాగాంధీ
-బి.ఎ. నరసింహులు, 9966255442

దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టి
మనదేశానికి మరువనినేత అయ్యాడు
జాతిపితగా పేరుగాంచినవాడు గాంధీ
-వై. హరిణి, 8464861882

దేశీయతే దేహమై మానవతే అభిమతమై
సత్యవాక్కే శ్వాసయై జీవించాడు గాంధీ
సత్యాగ్రహ శాసనోల్లంఘన కర్త గాంధీజీ
-సారంగి వెంకన్న, 9963560341

నిరంతరం సత్యాన్వేషణ చేస్తూనే
అందరిలో మితవాదిగా మిగిలాడు
అపరహరిశ్చంద్రుడు మన మహాత్ముడు
-వీణా రవికుమార్,
9160354300


సాధారణ జీవితాన్ని గడుపుతూనే
విశ్వాన్ని కదిలించిన విశ్వరూపం
అగ్నిపర్వత విస్ఫోటనం గాంధీ
-జంగం శరణప్ప,
9966758330

అజ్ఞానాంధకారంలో ఉన్న ప్రజలను
విజ్ఞానమనే వెలుగువైపు నడిపించినవాడు
కారుచీకట్లో కాంతిరేఖ మహాత్మాగాంధీ
-సిరిసిల్ల రాజేశ్వరి,
9133364662

శాంతిమంత్రంతో జనమంతటిని ఏకంచేసి
ముందుకు నడిచి ఉద్యమించాడు
జనాన్ని జాగృతం చేసిన జాతిపిత గాంధీజీ
-జి. మురళీధర్ రావు,
9441541955

అవినీతి జాడ్యమైన అన్యాయాన్నెదిరించి
నీతినిజాయితీలతో బతకమన్నాడు
భారతమాత భవ్యచరితుడు గాంధీజీ
-ప్రవీణ్ సనాతన, 9393692809

మొగ్గలు ప్రక్రియ సృష్టికర్త
కవి, రచయిత
డా|| భీంపల్లి శ్రీకాంత్
సంపాదకత్వంలో
గాంధీ జయంతి సందర్భంగా
వెలువడుతున్న
150మంది కవులు రాసిన
'గాంధీ మొగ్గలు'పుస్తకంలోని
ఈ మొగ్గలు
నేటినిజం పాఠకుల కోసం
-సంపాదకులు




బ్రహ్మంగారి భవిత ఆర్యభట్ట శూన్యమానంలా
భవిష్యత్తు తరానికి భరోసా కల్పించాడు
గాంధీజీ అహింసామార్గం అనుసరణీయం
-జాయిని నాగరాజు, 9440662543

దేశ స్వతంత్రం కోసం తన సుఖాన్ని త్యజిస్తూనే
అందరిని ఒకే త్రాటిపై నిలిపిన ధీశాలి
సహన, నిస్వార్థపరుడు గాంధీజీ
-కయ్యూరు బాలసుబ్రమణ్యం, 9441791239

సత్యాగ్రహమనే ఆయుధాన్ని చేపట్టి
అహింసామార్గంలో ఆంగ్లేయులను ఓడించాడు
జాతిపితగా జనంలో నిలిచాడు గాంధీజీ
-ఆచార్య గిడ్డి వెంకటరమణ,9440984416

చీకటిబతుకుల దక్షిణాఫ్రికాలో హక్కులకాంతులు నింపి
ప్రవాసభారతీయుడై దేశంమీద పాదాలు మోపాడు
నడిచి వచ్చే న్యాయదేవతలా గాంధీజీ
-ఎ. హరిశంకర్, 8886363249

రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని
సత్యాగ్రహాయుధంతో గడగడలాడించాడు
స్వాతంత్ర్యయోధులకు గాంధీ మహానాయకుడు
-వావిలిపల్లి రాజారావు, 9963606391

సత్య అహింసా శాంతిని ఆయుధంగా చేసుకొని
బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు
జీవితాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు మన గాంధీజీ
-తెలుగు తిరుమలేష్, 9908910398

తెలుగువాడిని సాధించే పరాయిపరిపాలన శత్రువుకు
తెల్లవాడికి తగిన గుణపాఠం చెప్పాలని సంకల్పించాడు
దేశం కోసం పోరుసల్పినవాడు మహాత్మాగాంధీ
-మగ్గిడి లక్ష్మి, 9848026461

గాంధీజీ కళ్ళజోడు చెదరని బోసి నవ్వుతో
ఖద్దరు బట్టలు చేత ఊతకర్రను ధరించారు
నిరాడంబరత్వానికి నిలువెత్తు నిదర్శనం గాంధీజీ
-పులి జమున, 8500169682

శాంతి మార్గాన్ని అనుసరిస్తూనే
స్వాతంత్ర్యాన్ని సంపాదించినవాడు
శాంతి సార్వజనీన ఆయుధం గాంధీజీ
-కొప్పోలు యాదయ్య, 9494273703

చినినాటి నుంచే జాతీయభావాలు కలిగి
అసామాన్యమైన వ్యక్తిగా ఎదిగినవాడు
జాతిగుండెల్లో జాతిపితగా నిలిచాడు గాంధీజీ
-యం. వనజ,9966430992

సత్యం అహింస అనే ఆయుధాలతో సమరం చేసి
తెల్లవారిని తరిమి స్వాతంత్రం సాధించిన సమరశీలి
గాంధీజీ జీవిత ఆచరణే ఒక గొప్ప ఆయుధం
-ఊర ఈశ్వర్ రెడ్డి, 9705384510

ఉపాధ్యాయుల నడత వల్లనే
విద్యార్థుల్లో సచ్ఛీలం అలవడుతుంది
ఉపాధ్యాయుడు ఓ ఆదర్శ పాఠ్యపుస్తకం
-డా. వీపూరి వేంకటేశ్వర్లు, 9885585770

భారతమాత బంధశృంఖలాలను తెంచి
స్వతంత్ర భారతావనిగా నిలిపినవాడు
మహనీయుడు మన మహాత్మా గాంధీ
-సావిత్రి కుమారి,97048 26083

స్వతంత్రభారతాన బ్రిటీష్ సామ్రాజ్యం అంతరించినా
రాజ్యపాలన మాత్రం విభజించి పాలించడంలా ఉంది
మహాత్మా మళ్ళీ పుట్టుకు నియంతలు నిందింతురు
-కదుగాయ చందర్ రావు,919492209024

కొల్లాయిగట్టిన అందగాడవుతూనే
కర్ర చేబట్టిన నడకసాగించినవాడు
సత్యమేవజయతేనన్నహోఅహింసావ్రతుడుహోగాంధీ
-రమాదేవి బాలబోయిన,6281216735

భారతీయు లందరిచే ఆదరింపబడుతూ
స్వాతంత్ర సమరయోధుడుగా పేరొందినాడు
దేశప్రజలందరిచే జాతిపితగా గౌరవింపబడ్డాడు గాంధీ.
-సి. హెచ్. శ్రీనివాసరావు ,9291287085

ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోస్తూనే
స్వాతంత్ర్యం పోరాటం సఫలం గావించాడు
పోరాటయోధుడు మహాత్మాగాంధీజీ
-మద్దినేని జ్యోతి,9441533380

సత్యాగ్రహమనే పాంచజన్యాన్ని పూరించి
అహింసయే పరమధర్మమ్ముగా భావించినవాడు
సాధనాగ్రణి సానుశీల్యసుమతి గాంధీజీ
-డా. నాయకంటి నరసింహశర్మ,94413 57400

సత్య, అహింసలే ఆయుధాలుగా చేసుకుంటూ
జాతిని మొత్తం ఏకత్రాటిపై నడిపించాడు
దేశానికి స్వరాజ్యం సిద్ధింపజేసిన గాంధీజీ
-కె. శైలజా శ్రీనివాస్, 8019736254

మాతృమూర్తి పుతిలీబాయి కడుపుపుట్టి
కరంచంద్ గాంధీ లాలనలో పెరిగిండు
అమ్మానాన్నలకు గారాల పుత్రుడు గాంధీజీ
-బర్మ శశాంక్, 9553182850

పుతిలిబాయి గర్భంలో పురుడు పోసుకుని
పోరుబందరులో పొద్దుపొడుపై పొడిసిండు
భారతీయ చీకటిజీవితాల్లో కాగడైండు గాంధీజీ
-బొడ్డుపల్లి భాజన్న,9492991190

మారుమూల పల్లెటూరు పోరుబందర్లో పుట్టి
అహింస ఆయుధం చేతపట్టిన చైతన్యమూర్తి
భారతావనికి బానిససంకెళ్లు తెంచినవాడు గాంధీజీ
-బాటసారి, 9440174050

పోరుబందరులో పుట్టి సాంప్రదాయాలను
కుటుంబ ఆచారాలను గౌరవించాడు
క్రమశిక్షణ గల కార్యదక్షుడు గాంధీజీ
-రాచమల్ల మల్లికార్జున్,9441565466

సహజ సంపదైన సముద్రం నుండి వచ్చిన
ఉప్పుతో ఉద్యమాన్ని నడిపాడు
భారత స్వాతంత్ర సారథి గాంధీజీ
-చిక్కా హరీష్, 98851 59138

గుజరాత్ లోని పోరుబందరులో జన్మించి
దేశభవిష్యత్తును స్వర్ణమయం చేశాడు
బంగారు భారతావని నిర్మాత గాంధీజీ
-షాహీన్ సుల్తానా, 9701746596

జాతి వివక్షతపై పోరాడుతూనే
మానవతావిలువలను ప్రబోధించాడు
సర్వమానవ సౌభాగ్యప్రదాత గాంధీజీ
-డా. పి. గోపినాథ్ రాథోడ్, 9618417839

పుణ్యభూమి పోరుబందరులో సూర్యుడై వెలిగి
యావత్ భారతావనిని మేలుకొల్పిన శాంతిసాధకుడు
మొక్కవోనిధైర్యంతో ముందుకేగిన మహాసాధ్వి గాంధీజీ
-కొలిపాక శ్రీనివాస్, 9866514972

చిన్నప్పుడే సత్యానికి సారథ్యం వహించి
అహింసా ఉద్యమాలకు ఊపిరి పోశాడు
గాంధీజీ సత్యానికి సారధి అహింసకు వారధి
-జక్కులపల్లి గోపాల్,98859 03249

సత్యహరిశ్చంద్రుడి జీవితమే మార్గమని
సత్యశోధనతోనే బ్రతుకంతా గడిపాడు
మహాత్ముడు నిత్యసత్యవ్రతుడు
-డా. భైరోజు శ్యామసుందర్ , 9441612629

సత్యాగ్రహమే ఆయుధముగా
స్వతంత్ర సమరాన దూకాడు
మొక్కవోని సహనశీలి గాంధీజీ
-రూప, 9848196949

బాల్యం నుండి భగవంతుడిపై నమ్మకముంచి
భగవద్గీత చేతబట్టి భవిష్యత్తును దర్శించాడు
జాతిపిత గాంధీజీ భగవంతుడి భక్తుడు
-కొన్నోజు కవితాదేవి, 94902 11294

అచంచల ఆత్మవిశ్వాసంతో జనులను చైతన్యపరుస్తూ
స్వాతంత్ర సముపార్జనకు అహింసే ఆయుధమన్నాడు
భారతీయుల గుండెచప్పుడు మహాత్మాగాంధీజీ
-నలిగల రాధికరత్న, 8639635538

భారతీయులందరీ చేత ఆదరింపబడుతూనే
గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడయ్యాడు
భారతజాతిపితగా గౌరవింపబడేది గాంధీజీ
-టి. అంబుజ, 9493710142

సత్యహరిశ్చంద్ర నాటకాన్ని చూసి
సత్యవ్రతంతో భవితకు పునాది వేశాడు
భావిభారతానికి వెలుగులు పంచిన గాంధీజీ
-మూర్తి శ్రీదేవి, 8790560365

పుతిలీబాయి కడుపులో పురుడోసుకుని
మోహన్ దాస్ కరంచంద్ గా పరిమళించాడు
తల్లిమాట జవదాటని పుత్రుడు గాంధీజీ
-సి. శేఖర్, 9010480557

సత్యాగ్రహం నడిపిజనవాళికి ఆదర్శమైన
అతని జీవనవేదమే సత్యశోధన ప్రయోగమైంది
మానవాళికి పరమాదర్శం గాంధీజీ జీవితం
-వాంగ్రంగి కొండలరావు, 9490528730

సమతమమత యోగియై సమానత కోసంహో
సాగించే సమరంలో అహింసాయుధమైనాడు
ప్రపంచానికి మార్గదర్శకమైనవాడు గాంధీజీ
-కూర హస్మయ్య, 9441704505

శాంతిపోరాటంతో తెల్లదొరల దౌర్జన్యాన్ని అణచి
పిడికిలి బిగించి ఉద్యమించాడు గాంధీజీ
శాంతియుత పోరాటం గాంధీజీ ఉద్యమసూత్రం
-సహని, 8074318053

నూనూగు మీసాల యౌవనదశలోనే
వ్యసనాల బలికానని మాటిచ్చి చదువులకై సాగాడు
జీవితపర్యంతం నిజాయితీకి కట్టుబడిన గాంధీజీ
-రాణి లీలావతి, 8500100829

మహోన్నత వ్యక్తిత్వానికి సాక్షీభూతుడవుతూ
నిరాడంబరమైన పరిపూర్ణ సాధుపుంగవుడయ్యాడు
మానవరూపం దాల్చిన గీతాసారం గాంధీజీ
-సాలూరు సంతోషి, 8019783424

దేశస్వరాజ్యం కోసం సమరం గావించి
సత్యం, అహింసలు పాటించిన శాంతమూర్తి
స్వాతంత్ర్యం తెచ్చిన అహింసామూర్తి గాంధీజీ
-గంగాపురం శ్రీనివాస్, 9676305949

శాంతి అహింసలంటూ తెల్లదొరలను
ఆనాడు ఎంతో ఆశ్చర్యపరిచాడు
స్వాతంత్ర్యం బోసినవ్వుల గాంధీజీ
-విజయలక్ష్మి మార 9533333191

భరతమాత ముద్దుబిడ్డగా వకీలుగిరీ సలిపి
రైతుల కార్మికుల హక్కులకై పరితపించాడు
దేశంకోసం అలుపెరుగక పోరాడినవాడు గాంధీజీ
-దినవహి సత్యవతి,9790752180

ధైర్యమే గుండె బలమని చాటుతూ
విజయానికి అదే మూలసూత్రమన్నాడు
గుండెధైర్యంతో స్వాతంత్ర్యం సాధించినవాడు గాంధీజీ
-ప్రభాశాస్త్రి జోశ్యుల,7349392037

సత్యాగ్రహమనే ఆయుధమును చేబూని
సామ్రాజ్యవాదులను తరిమి కొట్టాడు
హింసవలదన్న పరమహంస గాంధీజీ
-ఆకుండి శైలజ,8341573853

భారతాన శాంతిదూతగా వెలుగుతూనే
సత్యాగ్రహం సల్పిన అసలైన సత్యశోధకుడు
కరంచందుడు కరుణామయుడు గాంధీజీ
-కర్నాటి రఘురాములు గౌడ్,6281519576

శాంతి సత్యం అతని ఆయుధాలవుతూ
అహింస అతని అసలైన మార్గమయ్యింది
మహాత్ముని ఆశయం భారత స్వాతంత్ర్యం
-మానాప్రగడ సాహితి,99893 70358

గుజరాత్ రాష్ట్రము పోరుబందరులో పుట్టి
దేశ స్వాతంత్ర్యానికై పెనుపోరాటము చేసాడు
జాతిపితగా పెరుగాంచెను మహాత్మా గాంధీ
-కె. పాండురంగ విఠల్,9440530763

బోడిగుండుతో బోసినవ్వులను చిందిస్తూ
బక్కపలుచని ఆకారంతోనే దేశానికి ఊతకర్రయ్యాడు
దేశ దాస్యశృంఖలాలను త్రుంచినవాడు గాంధీజీ
-కపిలవాయి అశోక్ బాబు, 87907 27772

భారతదేశాన్ని వదిలిపొమ్మంటూనే
ఉద్యమాలకు ఊపిరి తానయ్యాడు
స్వాతంత్ర్యానికి చిరునామా గాంధీ
-చెరుకూరి వెంకటలక్ష్మి 94941 58446

చిరునవ్వును ఆయుధంగా అలవర్చుకొని
తెల్లవారి ఆగడాల నుండి కాపాడినవాడు
బానిసత్వం నుండి దేశాన్ని రక్షించినవాడు గాంధీజీ
-చెన్నా సాయిరమణి, 8688399796

శాంతికి ప్రతిరూపంగా అహింసకు వారధిగా
చరిత్రలో చెరగని సంతకం చేసినవాడు
శాంతి అహింసలకు వారధి మహాత్ముడు
-కె. రాధికారాణి, 99598 53496

గుజరాత్ లోని పోరుబందరులో ఉదయించి
ఆయుధం పట్టకుండానే పోరాటం చేశాడు
అహింస సత్యం శాంతులే గాంధీజీ ఆయుధాలు
-పోతుల ఉమాదేవి, 94915 32760

అహింసలను ఆయుధంగా అవలంబిస్తూ
భావితరాలకు బంగారుబాటలు వేశాడు
భరతమాత తలరాతను మార్చిన విధాత గాంధీజీ
-వేముల కోటయ్య, 9441455261

బానిసబ్రతుకుల ఇనుపసంకెళ్ళు త్రెంచి
భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలందించాడు
బంధనాలను త్రెంచిన భారత జాతిపిత గాంధీజీ
-పోమాల హన్మంతు,9989934521

పోరుబందరు గడ్డపై పురుడుపోసుకుని
పుతలీబాయి కరమ్ చంద్ ల పుత్రుడయ్యి
భారతదేశ కీర్తి పెంచిన జాతిపిత గాంధీజీ
-ఘాలి లలిత ప్రవల్లిక,9603274351

శాంతి అహింస సత్యం ఆయుధాలు ధరించి
భారత స్వాతంత్రం సాధించాడు గాంధీజీ
శాంతి మార్గాలతోనే స్వాతంత్రం తెచ్చాడు గాంధీజీ
-అనుపటి హేమలత,8886878207

ఆంగ్లేయుల అరాచకాల ఆపుటకై అడుగేసిన
బోసినవ్వుల తాత మన భారత జాతిపిత
మనసున్న మహానేత మన గాంధీతాత
-గట్టు మనోహర్ రెడ్డి,9441367785

దక్షిణాఫ్రికా రైలులో ప్రయాణించాడని తోసివేయగా
అవమానాన్ని తట్టుకోలేక పోరాటాన్ని కొనసాగించాడు
తెల్లవారి జాత్యహంకారంపై ధ్వజమెత్తినవాడు గాంధీజీ
-పరిమి వెంకట సత్యమూర్తి ,9440720324

నిరంతర సత్యాన్వేషణే తన జీవిత ధ్యేయమై
అనుభవాల ఉలిదెబ్బలతో చెక్కుకున్న శిల్పం
అహింసామార్గాన్ని అవలంబించిన విశ్వదీపిక గాంధీజీ
-రామా రత్నమాల,9885700062

సత్యం పలుకమని తెలియజేస్తూనే
నిరంతరం తాను ఆచరించి చూపాడు
గాంధీజీ ఎప్పటికీ సత్యవ్రత ప్రియుడు
-అంబటి భాను ప్రకాశ్, 99489 48787

గుజరాత్ రాష్ట్రంలో ఉద్భవించిన ఆణిముత్యమై
పోరుబందరులో పుట్టిన పోరుబిడ్డ అతడు
అహింసామార్గంలో ప్రయాణించిన గాంధీజీ
-కోణం పర్శరాములు, 959524585

అహింసా పద్ధతినే వజ్రాయుధంగా చేపట్టి
దేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన మహాత్ముడు
దేశానికే జాతిపితగా చిరస్మరణీయుడు గాంధీజీ
-డా. పాతూరి అన్నపూర్ణ,, 9490230939

కరంచంద్ గాంధీ, పుత్లీబాయిలకు జన్మించి
పోరుబందర్ పట్టణానికే ముద్దుబిడ్డయ్యాడు
సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన అసామాన్యుడు గాంధీజీ
-కదారి పెద్దయ్య,80964 15671

అడుగుల్లో నడిచిన చాలు
శాంతికి మార్గము దొరుకును
శాంతి బోధకుడు మహాత్మాగాంధీజీ
-డాక్టర్ దేవులపల్లి పద్మజ,98496 92414


తల్లి మాటలతో సన్మార్గంలో అడుగులు వేస్తూ
మూడు ప్రమాణాలు నెరవేర్చుకున్నాడు
నేటి యువతకు మార్గదర్శి మన గాంధీజీ
-కోలంట్ల రామకృష్ణ,
9966804126

సత్యాహింసలను పాటించిన కర్మయోగియై
స్వీయ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచినవాడు
సహనం సత్యధర్మాలకు ప్రతిరూపం గాంధీజీ
-తూర్పింటి నరేష్ కుమార్,
8184868240

గుజరాత్ లో వైశ్యాంకురమై జననమొంది
విశ్వవిఖ్యాతి పొంది విశ్వనరుడయ్యాడు
భరతమాత బానిససంకెళ్ళను తెంచిన గాంధీజీ
-కందూరు నారాయణరెడ్డి,
9441373297

పరాయిగడ్డపై పోరాడడమే కాదు
మాతృభూమి విముక్తికి స్ఫూర్తినిచ్చాడు
శాంతి మార్గమే గాంధీజీ ఆయుధం
-డాక్టర్ గుంటి గోపి,
8019808207

భారత స్వరాజ్యం కోసం తనువెల్లా తపనపడి
నిరాయుధంగా శాంతియుతంగా పోరాటం చేసాడు
శాంతితో స్వాతంత్ర్యాన్ని సాధించినవాడు గాంధీజీ
-డా. భీంపల్లి శ్రీకాంత్,
9032844017



## మహాత్ముడు

అతను అందరిలాంటివాడే ఐనా
ఒక లక్ష్యం కోసం
దేశం కోసం
మనుషుల కోసం
గుండెల్లో తుపాకీ పేల్చినా
క్షమించి క్షమ ఔన్నత్యం తెల్పాడు
మరుగుదొడ్లు కడిగి ఏపనైనా
గొప్పదే అని నిరూపించేడు
కుష్ఠురోగులకు సేవచేయడంలో
ఏహ్యభావాన్ని సంహరించేడు
మురికివాడల్ని శుభ్రంచేసి
మనమంతా ఒక్కటేనని చాటాడు
ఎక్కడికో పారిపోయి దేశాన్ని
ఆక్రమించిన సామ్రాజ్యవాదులతో
భీకర ఆయుధపోరాటం చేయలేదు..
ఇక్కడే ఉండి స్వజనుల
నిస్సహాయతలపై పోరాడేడు !
సత్యాగ్రహమనే అజేయ
ఆయుధాన్ని అందించి పోరాడమన్నాడు
అహింస ఆత్మనిర్భరత పాటించి
అన్యాయానికి ఎదురుతిరిగితే ఎంతటి
బలవంతుడైనా ఎలా దూదిపింజలా
ఎగిరిపోతారో బానిస సంకెళ్లను
మంచులా కరిగించి చూపించేడు..
అందుకే అతడు మహాత్ముడయ్యేడు !
- భీమవరపు పురుషోత్తం
సెల్ 9949800253

## నానీలు

శిల ఓర్చుకుంటే నే
శిల్పం తయారయ్యేది !
ఓర్పు సహనం ఉంటేనే
జీవితం !

మట్టికి తెలవదు
స్వార్థం !
మట్టిలో వేసినా
ప్రతి విత్తనం మొలుస్తుంది !

బడి
చిన్నబోయింది
పిల్లల సందడి లేక
కరోనా పుణ్యమాని !

-చాపలమహేందర్
9949864152

ఉదయసాహితి
శాతవాహన విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి
ప్రముఖ కవి ఆచార్య కడారు వీరారెడ్డి గారి
"నవ్వండి..నవ్వించండి"
(హాస్య తరంగాలు)
గ్రంథావిష్కరణ సభ
తేది: 04-10-2020 ఆదివారం
ఉదయం 10-30 గంటలకు





ముఖ్య అతిథి ,ఆవిష్కర్త: డా. కె.వి.రమణాచారి, ఐ.ఏ.ఎస్ (రి)
రాష్ట్రప్రభుత్వ సలహాదారులు
విశిష్ట అతిథులు: ఆచార్య అనుమాండ్ల భూమయ్య
పూర్వ కులపతి , పొ.శ్రీ.తె.వి.వి.
ఆచార్య మసన చెన్నప్ప
తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు , ఉ.వి
సభాధ్యక్షులు: శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య
రాష్ట్ర అధ్యక్షులు , ఉదయసాహితి
గ్రంథ పరిచయం: శ్రీ శంకరనారాయణ
హాస్య బ్రహ్మ
గౌరవ అతిథి: శ్రీ బైస దేవదాస్
సంపాదకులు, నేటినిజం
ఆత్మీయ అతిథి: డా. వైరాగ్యం ప్రభాకర్
అధ్యక్షులు , ఉదయసాహితి, కరీంనగర్
సభా సమన్వయం: శ్రీ దాస్యం సేనాధిపతి
ప్రముఖ కవి , విమర్శకులు
అందరూ ఆహ్వానితులే
Join with Google Meet: https://meet.google.com/gge-njur-jkt
Date : 4th Oct 2020 Time : 10:30 AM - 1:00 PM

